THE ANDHRA PATRIKA-MADRAS.

అమ్మకమునకు సిద్ధముగా ఉన్నవి
అలెగ్జాండర్ డ్యూమా రచించిన
కౌంట్ ఆఫ్ మాంట్ క్రిస్టో
(మొదటి, రెండవ భాగములు)
అనువాదం : మూరంపూడి సీతారాం
ఒక్కొక్క భాగము వెల 3-8 0
ఆంధ్ర గ్రంథమాల, పోస్టు బాక్సు 212, మద్రాసు-1

LIBRARY MADRAS

ఆంధ్రపత్రిక

31826

సిద్ధముగానున్నవి! సిద్ధముగానున్నవి!
టామ్ సాయర్
(మార్క్ ట్వేన్) వెల 2-0-0
అనువాదం : సంతూరి రామమోహనరావు
ఆంధ్ర గ్రంథమాల, పోస్టు బాక్సు 212, మద్రాసు-1

Regd. No. M, 1118 సంపుటం 39 సంచిక 102 FOUNDER : DESODHARAKA K NAGESWARA RAO శనివారం 12-7-1952 వెల 1 అణా హాలీ 0-1-2.

ఔచిత్యాన్ని పాటించని ప్రతిపక్ష సభ్యులప్రవర్తనపట్ల నెహ్రూ నిరసన

మేఘనాథ్ షాహా, గోపాలన్ గార్ల ఆరోపణలకు సమాధానం

పార్లమెంటు సభా మర్యాదలను సమర్థిస్తూ ప్రధాని ఉద్బోధ

న్యూఢిల్లీ, జులై 11 "ఈ సభలో ప్రతిపక్షంలో వున్నవారు వాడుతున్న భాషను, చెబుతున్న విషయాలను సభవారు పరిశీలించాలని కోరుతున్నాను వీరిలో కొంత మంది పార్లమెంటు భవనంముందు ప్రదర్శనలు చేయడం, ఇతరులను అందుకు ప్రోత్సహించడం గూడా చేస్తున్నారు ఇవి అన్నీ సభా మర్యాదకు తగిన పనులేనా?" అని నేడు ప్రధాని నెహ్రూ పార్లమెంట్‌లో ఒక గట్టి హెచ్చరిక చేశారు

సేను సభలో ఒక సభ్యుడు అమర్యాదగా ప్రవర్తించినప్పుడు, అట్లా ప్రవర్తించడం మంచిది కాదని చెప్పినందువల్ల సభ యొక్క గౌరవానికి భంగం కల్గుతున్నదట! వారు తెలిసిన భాషా మర్యాదలు, ప్రవర్తన పద్ధతులు ప్రతిపక్షంలో భాషా మర్యాదలకు ప్రవర్తన పద్ధతులకు భిన్నమైన వని చెప్పవలసి వస్తున్నది అని ప్రధాని నెహ్రూ, కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఏ కే గోపాలన్, స్వతంత్ర సభ్యుడు డా! మేఘనాథ్‌షాహా పార్లమెంటులో మొన్న జులై 6న తాను అన్నకొన్ని మాటలను పట్టించుకొని, అవి సభా మర్యాదకు భంగం కల్గించేవిగానూ, ప్రొఫెసర్ షాను అవమాన పరిచేవిగానూ వున్నాయని ప్రకటనలు చేసిన సందర్భంలో, వాటికి ప్రత్యుత్తరం ఇస్తూ స్పష్టం చేశాడు

శ్రీ ఏ కే గోపాలన్ తన ప్రకటనలో ప్రతిపక్షం వారు కొంచెం తెలివి తేటలు చూపితే బాగుంటుందని నెహ్రూ అన్న మాటలు సభా మర్యాదకు తగినట్లుగా లేవని, అట్టి మాటలు ప్రధానికి ప్రతిపక్షానికి, అధికారికి ఓటర్లకు, అవమానం కల్గించేటట్లు వంటివి ఉన్నాయి

ప్రొఫెసర్ మేఘనాథ్ షాహా తినకు పాకిజం అంటే అర్థం తెలియదని, ఆ మాటను పార్లమెంటు చర్చల్లో ఉపయోగించి సైన్సుయొక్క ప్రతిష్ఠను పాడుచేసినని సైన్సుతో సాకుపున్న పరిచయాన్నంతా కోల్పోయానని నెహ్రూ అన్నారని తనకు శాస్త్రవేత్తల అందరితోను పరిచయంఉన్నదని శాస్త్రవేత్తలంతా తన్ను అగ్రశ్రేణికి చెందిన శాస్త్రవేత్తగా లెక్కకడుతున్నారని, ఈమధ్య ఒక అంతర్జాతీయ శాస్త్రసభకు ఆహ్వానంరాగా తనకు ప్రయాణసౌకర్యాలు నిరాకరించిన ఈ ప్రభుత్వానికి తాను ఎంతశాస్త్రవేత్తయో తెలియకపోదని అన్నారు

సేను ఆచర్చసందర్భంలో ఇటలీలో నాఅనుభవం ఏమిటో చెప్పదలచుకొన్నాను 1927 లో ఒకసారి 1936 ఒకసారి సేను ఇటలీ వెళ్లడం తటస్థించి, ఫాసిజంను అంతజాగ్రత్తగా పరిశీలించి సారకాశంకల్గింది అప్పుడు ముసోలినీ నాకు టీపార్టీగూడా ఇచ్చాడు ఇటలీలో శాస్త్రవేత్తలు ఇతరులైన గొప్పవాళ్లు ముసోలినినిగూర్చి ఏమనుకుంటున్నారో అన్నీ అప్పుడు విన్నాను కాటిల్యుకు అర్థశాస్త్రంలో అధికారంకన్నా మత్తు ఎక్కించే పదార్థంలేదని అన్నాడు ఈఅధికారం మత్తు ఎక్కినవాళ్ళకు ఇతరులభావం ఏమిటో తెలుసుకోవాలన్న ఆసక్తిఏమీ వుండదు చుట్టూరూపూ బసవన్నలు చెర్చుకుంటారు సేను మొన్న మన ప్రభుత్వంగూడా అమూర్గంలో పడుతున్నదని అన్నాను, అని ప్రొఫెసర్ షాహా తనభావాన్ని వ్యక్తీకరించారు

నెహ్రూ సమాధానం

ఈరెండు ప్రకటనలకు నెహ్రూ ఈవిధంగా సమాధానం ఇచ్చారు "ఈ సభలోనూ, బయటా, అందరికీ డా॥ షాహా ఎంతగొప్పవాడో తెలుసు ఆయన గొప్పతనంవల్ల ఈ దేశానికిగూడా గొప్పతనం వచ్చింది ఇప్పుడు డా॥ షాహా శాస్త్రవేత్త కాదని ఎవ్వరూ అనడంలేదు సేను కోరిందల్లా ఒక్కటే రాజకీయాలను గూర్చి చర్చించేటప్పుడు గూడా అట్టి శాస్త్రీయ దృక్పథం చూపెట్టాలని, అట్టి శాస్త్ర ప్రవృత్తి, శాస్త్రీయ దృష్టి ఇచ్చట పార్లమెంటులో గూడా ప్రదర్శింప బడాలని ఆశించాను జూలై 6 నాటి చర్చలో డా॥ షాహా ఫాసిజం అన్నమాటను మన ప్రభు

(2-వ పేజీ చూడుడు)

వింత తామరమొక్క

న్యూయార్క్, జులై 10: చాలాసేల సంవత్సరాల కింద చరిత్రకు అందని పూర్వకాలంలో జీవించిన ఒక భారతదేశపు తామరమొక్క పంతతి ఇన్నాళ్ళకు తరవాత మళ్ళీ పుష్పించింది దక్షిణ మేరీలాండ్‌లోని జలావక్షేపదాతువులతో కలిసి ఈ తామరగింజలు రెండేళ్ళ కిందట దొరికినవి అయితే ఇంతకాలమయినప్పటికీ ఆ గింజలు పుచ్చిపోకుండాఉండి ఇప్పుడు వాషింగ్టన్‌లోని కెల్‌వర్త్ జీవోద్యాన వనాల్లో పెరిగి పెద్దవై పూలను పూసినవి

నాగజాతి ప్రజల స్వాతంత్ర్య విస్తరణ సాధ్యపడదని పార్లమెంటులో నెహ్రూ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, జులై 11 "ఈశాన్య భారతప్రాంతంలో ఉన్న నాగజాతి ప్రాంతాలకు ఇప్పుడే చెప్పుకోదగ్గ స్వపరిపాలనా స్వాతంత్ర్యం ఉన్నది భారత రాజ్యాంగాన్ననుసరించి దీనిని ఇంకా విస్తరించటానికి ఎంత అవకాశంఉన్నదో భారత ప్రభుత్వం సంతోషంతో పరిశీలిస్తుంది" అని ప్రధాని నెహ్రూ నేడు పార్లమెంటులో మణిపూర్ ఆటవికజాతి ప్రతినిధి రిషాంగ్ కైషింగ్ అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ చెల్లడించారు

సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలనే నాగజాతీయుల కోరిక ఆచరణయోగ్యంకాదనీ, తెలివితక్కువకోరిక అనీ, అంగీకరించటానికి వీలులేనిదనీ నెహ్రూ స్పష్టపరిచారు

నాగుల ఆహ్వానంపట్ల ఉదాసీనత

నాగపర్వత ప్రాంతానికి వచ్చి అక్కడి పరిస్థితులను స్వయంగాచూసి తెలుసుకోవలసిందని నాగ సేమవల్ కౌన్సిల్ తనకు వ్రాసిన లేఖమనురించి పండితనెహ్రూ ప్రస్తావిస్తూ ఈ విధంగా అన్నారు

"ఈ సమస్యమీద భాగ కౌన్సిల్ ప్రతినిధులతో రెండుసార్లు చర్చించటం జరిగింది దానినిగురించి ఇప్పుడు వేక చెప్పేదేమీలేదు"

చైనా పరిస్థితులపై పణిక్కర్ వివరణ

న్యూఢిల్లీ, జులై 9 ఇంతవరకూ చైనాలో భారత రాయబారిగాఉన్న సర్దార్ కే ఎం పణిక్కర్ నేడు కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ విదేశ వ్యవహారాల కమిటీ సమావేశంలో చైనా పరిస్థితులను వివరించారు

"నేనక్కడ చైనాలో భూమి సంస్కరణలు అత్యద్భుత విజయాన్ని సాధించినవి గ్రామజనంలో బ్రహ్మాండమైన ఉత్సాహాన్ని పురికొల్పటమేకాక, ఇతరుల సహాయమేమీ లేకుండానే, సంపదలను సాధించగలమనే విశ్వాసం వారిలో కలిగింది" అని ఆయన తెలియజేశారు

చైనా అగ్రశాయకులను గురించి వివరిస్తూ చైనాలో ఉన్నది పీపుల్స్ డిక్టేటర్ షిప్ అనీ, భూస్వాములు, పెట్టుబడిదారులు ఈ పీపుల్ అన్న దాంట్లో లేకపోవని వారికి వ్యాయంవల్ల రక్షణలేదనీ ఆయన అన్నట్లు తెలుస్తున్నది

రేపు కూడా ఈయన ఈ కమిటీ సమావేశంలో మాట్లాడుతారు

జపాన్ భారతదేశాల స్నేహ సంబంధాలు

మధ్యప్రదేశ్ గవర్నర్ డా॥ పట్టాభి ఉద్బోధ

నాగపూర్, జులై 10 ఇండియా జపాన్లు స్వతంత్రమైనందున ఇక ఈ రెండుదేశాల ప్రజలూ ఒకరిభావ నొకరు మాటాడడం నేర్చుకోవాలని మధ్యప్రదేశ్ గవర్నరు డా॥ పట్టాభి సీతారామయ్యగారు ఈవేళ ఇక్కడ ఉద్బోధించారు క్రిందటి నవంబరు నుంచిఇక్కడభారతీయ వాఙ్మయాన్ని అవలోడనం చేస్తున్న జపాను పండితుడు డా॥ షోడోసాకీ నాగపూరీ ప్రజలకు జపాను భాషను నేర్పడానికై ఈవేళ క్లాసులు ప్రారంభించారు ఈ సందర్భంలో డా॥ పట్టాభి గారు ఉపన్యసిస్తూ, జపాను క్రమంగా మళ్లీ తన పూర్వపు ఔన్నత్యానికి వస్తుందనీ, ఇండియాకు విదేశాలకు అనుస్యూతంగా వస్తున్న సౌహార్ద సంబంధాలు బ్రిటిష్ వారి కాలంలో విచ్ఛిన్నమై పోయాయనీ, వాటిని మళ్ళీ పునరుద్ధరించుకోవాలనీ హెచ్చరిక చేశారు

డా॥ షోడోసాకీ ప్రారంభించిన ఈ క్లాసులలో రాష్ట్ర మంత్రులు విశ్వవిద్యాలయ అధ్యాపకులు సహా అనేకమంది పెద్దలూ చిన్నలు చదువుకుంటున్నారు

కవిగిరి

8 వ తేదీ ఉదయం 9 గంటలనుంచి బాలబాలికలతోను, అధికార, అనధికార ప్రముఖులతోను, మేళతాళములతో వనమహోత్సవము బయలుదేరి పురవీధులనుండా తిరిగినది గవర్నమెంటు ఆసుపత్రి ఆవరణలోనూ తాలూకాఫీసువందునుచెట్లనునాటారు

'లైసెన్సు పొందినవారే ధాన్యవ్యాపారంచేయాలి'

భారత ప్రభుత్వ ఉత్తర్వు

న్యూఢిల్లీ, జులై 11 ఆహార ధాన్యాల వ్యాపారం ప్రభుత్వంవద్ద లైసెన్సు పొందకుండా చేసేందుకు వీలులేదని భారత ప్రభుత్వం నేడు అసాధారణ గెజెట్‌ను ప్రకటించింది

ఈ ఉత్తర్వు ఏరోజున కేంద్ర ప్రభుత్వ గెజెట్ ద్వారా అమలులోకి వస్తుందని తెలియపరుస్తుందో, ఆరోజునుంచి ఇది అమలులోకి వస్తుంది

ఆహార ధాన్యాలయిన శంగ్రోలను ఎత్తివేసిన, లేక సవరించిన, మద్రాసు, ఉత్తరప్రదేశ్, బీహారు రాష్ట్రాలలో ఇది వెంటనే అమలులోకి రావచ్చునని అభిజ్ఞ వర్గాలవారు పేర్కొంటున్నారు అతిత్వరిత పరిస్థితిలో ఈ కంట్రోళ్లను సడలిస్తే, లేక తీసివేస్తే, ఆ రాష్ట్రంలో అట్లా దీన్ని అమలు జరుపుతారు

ఈ ఉత్తర్వు ప్రకారం, ఆహార ధాన్యాలను కొనడం, అమ్మడం, నిల్వ వుంచడం, ఇట్టివనులను ఎవరుగాని, రాష్ట్ర ప్రభుత్వంవద్ద అందుబిమిత్తం లైసెన్సు పొందకుండా చేసేందుకు వీలు అదీకాక, ఏ వ్యక్తి వద్ద 15 మణుగుల మించిన ధాన్యం వుంటుందో, ఆ వ్యక్తి దాన్ని అమ్మడానికి నిల్వవుంచినట్లే భావించబడుతుంది

అదీ కాక, ఈ ఉత్తర్వు ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం సరుకు నిల్వవుంచిన వ్యక్తులను, తాము ఒక ధరనిర్ణయించి ఆ ధర ప్రకారం, ఫలానా, వారికి అమ్మాలని గూడా ఆదేశించ వచ్చు ఆహార ధాన్యాల సరఫరా సుష్ఠుగా జరిగేటట్లు చూడడానికి, అని సత్యంగా అమ్ముడు అయ్యేటట్లు చూడటానికి ఇట్టి అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఇవ్వబడింది

ఈ ఉత్తర్వును అనుసరించి రాష్ట్ర ప్రభుత్వాలకు ఆహార ధాన్యాలను రిక్విజిషన్ చేసే అధికారం గూడా లభిస్తున్నది. కొనుగోలు చార్జీలూ హత్తుకు మించి ధరలు పెరగకుండా చూచే నిమిత్తం ఇట్టి అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఇవ్వబడు తున్నట్లు భావించ బడుతున్నది

ఆహార ధాన్యాలలో ఏ రకమైన ధాన్యాన్ని ఆమ్మే టోకు వర్తకులు గాని, చిల్లర వర్తకులుగాని, ఈ ఉత్తర్వును అనుసరించి వీటిని అమ్మేందుకుగాను రాష్ట్ర ప్రభుత్వంవద్ద నుంచి లైసెన్సు పొందాలి ఈ ఉత్తర్వు శాలూకు షెడ్యూలులో ఆధాన్యాలు ఏమిటో పేర్కొనబడినాయి (1) గోధుమలు, (2) వడ్లు, (3) బియ్యం, (4) జొన్నలు (5) సజ్జలు

ఇక రాష్ట్రప్రభుత్వం ఏ ధాన్యపు వర్తకున్నయినాసరే ఒక ఉత్తర్వు ద్వారా తనాదగ్గరవున్న సరుకును తాను చెప్పినట్టి గాని, నిర్దేశించినట్టి గాని, వ్యక్తులకుగాని తాను చెప్పిన ధరకు అమ్మవలసిందని ఈ ఉత్తర్వు ప్రకారం కోరవచ్చు ఆహారధాన్యం ధర 1952 ఏప్రిల్ 30 వ తేదీనాడు చలామణీలో వున్న ప్రాయ్యారుమెంటు ధరనుమించి ఉండరాదు లేదా కంట్రోళ్లు తొలగిస్తున్నప్పుడుగాని, సడలిస్తున్నప్పుడుగాని ప్రభుత్వం ఒకధరను నిర్దేశిస్తే దాన్నిమించి వుండరాదు ఇకలాభం, ఆధరమీద 10% దాకా తీసుకోవచ్చు

ఈఆర్డరు ప్రకారం ప్రతి లైసెన్సు వ్యాపారి తాను కొన్నట్టే, అమ్మినట్టే సరుకును గూర్చి లెక్కలు వ్రాయాలి ఈఖాతా పుస్తకాలను ప్రభుత్వం పరిశీలిస్తూ వుంటుంది సెలవారీ లెక్కనిల్వలను గూర్చిన లెక్కలను ప్రభుత్వానికి సమర్పిస్తూ వుండాలి ఈ వర్తకులనుగూర్చిన సమాచారాన్ని, వారికి డబ్బు ఇస్తున్నట్టి బ్యాంకుల ద్వారా సేకరించే అధికారాన్ని గూడా ఈ ఉత్తర్వు రాష్ట్ర ప్రభుత్వానికి ఇస్తున్నది

ప్రభుత్వం ఉత్తర్వులను అనుసరించి సరకును అమ్మని వర్తకులవద్దవున్న సరుకును ఈ ఉత్తర్వును అనుసరించి ప్రభుత్వం వశపరుచుకోవచ్చు అట్టి వర్తకులను శిక్షించవచ్చు

సంవత్సరం సంవత్సరానికి ఈ లైసెన్సు ఆ వర్తకుడు పొడిగించుకుంటూ వుండాలి లైసెన్సును ఇవ్వడంలోను, తిరస్కరించడంలోను ప్రభుత్వం ఆ ప్రాంతంలోవున్న ధాన్యపు దొరుకుబడిని దృష్టిలో వుంచుకుంటుంది ఎంతమంది ఈ లైసెన్సుల ధరఖాస్తులను పెట్టారున్నదీ చూస్తుండి ఎంతమందికి ఎయే ధాన్యాల అమ్మకానికి లైసెన్సులు ఇచ్చి వుంది పరిశీలిస్తుంది

హిమాలయ ప్రాంతమంతా ఒకప్పుడు సముద్రం

కాట్మండూ జులై 10: హిమాలయ పర్వత ప్రాంతం పూర్వం సముద్రంగా ఉండేదనటానికిమరొక ఆధారం కనిపించింది ఇటీవల ఎవరెస్టు శిఖరం ఎక్కటానికి ప్రయత్నించిన స్విస్ పర్వతారోహకుల జట్టు దారిలో సేకరించిన ప్రాచీన వస్తువు శిథిలాలలో 20 కోట్ల సంవత్సరాల కిందటి ఒక వత్తగుల్ల కూడా ఉన్నది ఇది 14 వేల అడుగుల ఎత్తున ముక్తివాడ్ అనే చోట దొరికింది 20 కోట్ల ఏళ్ల కిందటిదయినా ఇది ఏమీ చెడిపోకుండా ఉన్నది అయితే మరింత గట్టిపడి నల్లగా తయారయింది. (యు పి ఐ)

దక్షిణాఫ్రికా దుష్టశాసనాలపై శ్వేతేతరుల సత్యాగ్రహం

మొత్తం 203 అరెస్టులు. పలువురికి జరిమానాలు

పోర్ట్ ఎలిజబెత్ జులై 10 80 మంది భారతీయులు, ఆఫ్రికన్‌లు ఒక మూల మేజస్ట్రేటులచేత డా॥ ఆఫ్రికాలో తెల్లజాతి రంగుళాసనాలను ఉల్లంఘించినందుకువిచారింపబడుతూ వుండగా మరో 88 మంది స్త్రీలను, పురుషులను యూరోపియన్‌లు కాని వారిని పోలీసులు నేడుఅరెస్టుచేసారు వీరు తెల్లజాతి రంగుళాసనాలను ధిక్కరించి వైట్టన్ రైలుస్టేషన్‌లో తెల్లవాళ్లకోసం ప్రత్యేకించబడిన ప్రదేశాలలో ప్రవేశించారు

ఇదే నేరానికి గాను ఒక ముప్పదిమందిని విచారిస్తూ మేజస్ట్రేటు ఇద్దరు వ్యక్తులు తప్ప ఒప్పుకొని, తాము చెయ్యాలనే తపని చేసామని అన్నందున, తక్కినవారిని విచారించకుండానే శాయకుడైన వ్యక్తికి 10 పౌనుల జరిమానా లేకపోతే మూడు నెలలకైదు శిక్ష విధించి, తక్కిన వారందరికి 6 పౌనుల జరిమానా, లేకపోతే ఒకనెల కైదు శిక్షవిధించారు ఈవిచారింపబడిన వారెవ్వరు జరిమానా చెల్లించదలచుకోలేదు ఖయిదుకే పోనిష్టపడ్డారు

వీరిని విచారిస్తున్నంత సేపు జనం కోర్టు బయటచేరి ప్రార్థనలు చేశారు

పోలీసులు నేడు అరెస్టుచేసిన వారితో సహా ఇంతవరకు ఈశాసనోల్లంఘనం ప్రారంభమైన తర్వాత అరెస్టు చేయబడినవారి సంఖ్య 203 దాకా వెళ్లింది

అరెస్టు చేయబడినవారు విచారింపబడుతున్న సందర్భంలో ప్రానిక్స్టాటరు ప్లాను ప్రకారం చట్టాన్ని భంగపరుస్తున్న వారిని గట్టిగా శిక్షించవలసిందిగా సాలిసిటర్ జనరల్ తన్ను మేజస్ట్రేటుకు చెప్పవలసిందని కోరినట్లు ప్రకటించగా తాను ఇట్టి రాజకీయోపన్యాసాలను వినడానికిఅక్కడ కూర్చోలేదని, చట్టాన్ని భంగపరచిన వారిని శిక్షించడం తన ధర్మం అని మేజస్ట్రేటు అన్నారు

ఆఫ్రికన్‌లకు జామీను నిరాకరణ

పర్మిట్లులేకుండా కర్ఫ్యూ సమయంలో వీధిలో తిరుగుతున్నందుకుగాను జోహాన్సుబర్గ్‌లో అరెస్టు చేయబడిన ముగ్గురు ఆఫ్రికన్‌లకు కోర్టువారు బెయిలునివ్వ నిరాకరించి పోలీసువారి రిమాండుకు వారిని అప్పగించారు

ట్రాన్స్‌వాల్ ఆఫ్రికన్ నాయకునిపై నిషేధం ఉపసంహరణ

డా॥ ఆఫ్రికా న్యాయమంత్రి తాను అదివరకు ట్రాన్స్‌వాల్ ఆఫ్రికన్ కాంగ్రెసు కార్యదర్శి జేవిడ్ చూపాపెర్‌పై విధించిన నిషేధపుటుత్తర్వును నేడు ఉపసంహరించు కొన్నారు ట్రాన్స్‌వాల్ సరిహద్దుదాటి పోరాదని అదివరకు ఈయనమీద న్యాయమంత్రి నిషేధం విధించారు ఇట్లాగే ఇంకా చాలామంది ఐరోపియనులు గాని ట్రేడ్ యూనియనిస్టుల మీద విధించిన నిషేధపుటుత్తర్వులనుగూడా ఈన్యాయమంత్రి ఇప్పుడు ఉపసంహరించుకుంటున్నారు

నీగ్రోలకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఉత్తరువు

జోహాన్సుబర్గ్, సుప్రీంకోర్టువారు నేడు నీగ్రోలకు అనుకూలంగా ఉత్తర్వును జారీచేసింది ఈనీగ్రోలు జోహాన్సుబర్గ్ శివార్లలో నీగ్రోగూడెం పరిసరాల్లో గుడిసెలు వేసుకున్నారు ఈ గుడిసెలు పీకివేయవలసిందిగా మునిసిపాలిటీ ఉత్తర్వుచేసింది తాము కొంత మంది కాడీలచేత ఇళ్లలోంచి తరుమబడి ఇట్లువచ్చి ఇచ్చట తలదాచుకోడానికి గుడిసెలు వేసుకున్నామని, ప్రస్తుతానికి ఈమార్గంతప్ప వేరేగత్యంతరంలేదని వీరు కోర్టుకు విన్నవించుకున్నారు కోర్టువారు తాత్కాలికంగా మునిసిపాలిటీ ఉత్తర్వులను త్రోసివేస్తూ అసలు ఈ మునిసిపాలిటీ ఉత్తర్వులను ఎందుకు తిరస్కరించరాదో చెప్పవలసిందని అధికారులను కోరారు

సమితిలో కొత్త సభ్యులుజేరే సమస్య

న్యూయార్క్, జులై 9 సమితి సభ్యత్వానికి 20 దేశాలు పెట్టుకున్న దరఖాస్తులమీద చర్చకు సెప్టెంబరు 2వ తేదీకి వాయిదావేస్తూ భద్రతా మండలి నేడు తీర్మానించింది

దక్షిణ కొరియా యుద్ధరంగం వెనుకభాగాలపై అధ్వర్యం

సహాయ సేనానికి అప్పగింత : క్లార్క్ ప్రకటన

టోకియో, జులై 10 దక్షిణ కొరియాలో యుద్ధరంగానికి వెనుకతట్టున వున్న ప్రాంతాలన్నీ ఇకమీద అష్టమ సైన్యం తాలూకు సహాయ సేనాని మేజర్ జనరల్ థామస్ హెల్రెన్ పర్యవేక్షణక్రింద వుంటాయి

ఒకవంక యుద్ధాన్ని నిర్వహిస్తూ మరొకవంక ఈ వెనుకతట్టు ప్రాంతాలనుకూడా కనిపెడుతూ వుండటం అష్టమసేనాని జేమ్స్ వాన్‌ఫ్లీట్‌కు కష్టంగా వున్నందువల్ల ఆయనకు ఈ విధంగా పని తేలిక చేయబడింది ఈ కొత్త ఏర్పాటును అనుసరించి, యుద్ధఖైదీల సంరక్షణ బాధ్యతకూడా మేజర్ జనరల్ థామస్ హెల్రెనే వహించవలసి వుంటుంది విక్యరాజ్య సర్వసేనాని జనరల్ క్లార్క్ టోకియోలో ఈవేళ ఈ విషయాన్ని విడ్డలిచేస్తూ, ఒక ప్రకటన చేశారు కొరియా యుద్ధ విరమణ రాయబారాలు ప్రారంభమైనప్పటికి సరిగా ఏడాది అయింది పాన్‌ముంజాన్‌లో ఈవేళ ఉభయపక్షాల ప్రతినిధులు 40 నిముషాలసేపు రహస్య సంప్రతింపులు జరిపారు విక్యరాజ్య సైన్యాల ప్రతినిధి వైగొడియర్ జనరల్ విలియమ్ నికోల్స్, ఈ రాయబారాలను గురించి వ్యాఖ్యానిస్తూ, గడచిపోయిన రోజులన్నీ ఎలాంటివో ఇవిఅలాంటివేనని, వీనికి ప్రత్యేకమైన ప్రాముఖ్యం ఏమీలేదనీ అన్నారు అయితే, ఈ ఏడాది పొడుగునపడిన శ్రమను అంతా కేవలం వృథా అవడానికి వీలులేదు ఒకటి రెండు విషయాలలో తప్ప, తక్కిన అన్నిటిలోను సమాధానం సాధించగలిగాము యుద్ధ ఖైదీల వ్యవహారం ఎంతవరకు వచ్చింది అన్న ప్రశ్నకు ఆయన సమాధానం ఇవ్వడానికి నిరాకరించారు

యుద్ధరంగం పొడవునా, విన్న ఇవాళ తెల్లవారు జామున అనేక చోట్ల చిన్నచిన్న పోరాటాలు జరిగాయి ఈ సంఘర్షణలలో 350 మంది కమ్యూనిస్టులు తీవ్రగాయాలైనవారని విక్యరాజ్య సైనికాధికారులు ప్రకటించారు ఉభయపక్షాల ప్రతినిధులు రహస్య సంప్రతింపులు జరపాలని కమ్యూనిస్టులు అర్థించారంటే, అది యాలూ యంత్రాగారాలపై విక్యరాజ్యాలు జరిపిన విమానదాడులయొక్క ప్రభావమేనని జనరల్ న్యూకోల్స్ అన్నాడు

చర్చిల్ ప్రకటన

లండన్, జులై 10 కొరియాలో యుద్ధం జరుగుతూ వుండగా మధ్యలో బ్రిటిష్ సైన్యాలను ఉపసంహరించివేయటం బ్రిటన్ యొక్క యోగక్షేమాలకే హానికరమని బ్రిటిష్ ప్రధాన మంత్రి చర్చిల్ పార్లమెంటులో ఈవేళ ఉద్ఘాటించాడు

యుద్ధ విరమణ జడంబడిక కుదిరి ఈ హత్యాకాండ త్వరలో సమాప్తికి రావాలనే సేను కోరుకుంటున్నాను ఈ యుద్ధంలోకి ఎదిరిపక్షం బలవంతంగా మనల్ని దింపింది అంతే గాని మనకు మనమే యుద్ధంలోకి దిగలేదు ఇట్టి సందర్భంలో మన మిత్ర రాజ్యమైన అమెరికానుపక్కారంగా విమర్శించటం నాపనికాదు అని ఆయన విశదంచేశారు

రహస్య సంప్రతింపులు జరపాలని కమ్యూనిస్టులు అర్థించారంటే, అది యాలూ యంత్రాగారాలపై విక్యరాజ్యాలు జరిపిన విమానదాడులయొక్క ప్రభావమేనని జనరల్ న్యూకోల్స్ అన్నాడు

కృషిక్ లోక్ పార్టీ నుండి రాజీనామా

మదరాసు, జులై 10 శ్రీ కె వీరన్న పడాల్ యం యల్ ఏ, శ్రీ కె రామమూర్తినాయుడు యం యల్ ఏ. గార్లు కృషిక్‌లోక్ పార్టీ శాసనసభా పక్ష నాయకత్వమునకు రాజీనామా ఇస్తున్నట్లు కృషిక్‌లోక్ పార్టీ నాయకునికి ఒక లేఖ వ్రాశారు

పాకిస్థాన్‌లో ఆహారదుస్థితి: మంత్రి రాజీనామాకై ఆందోళన

కరాచీ జులై 10 ఆహారంలో మిగులు దేశాన్ని తరుగుదేశంగా మార్చివేసిన పాక్ ఆహారశాఖమంత్రి పీర్జాదా అబ్దుస్ సత్తార్ వెంటనే రాజీనామా యివ్వాలని విన్న యిక్కడ జరిగిన సభలో తన్నా అవామీలీగ్ కోరింది "ఆహారశాఖ వ్యవహారాలను, అధికారుల ప్రవర్తనను, ప్రస్తుత ఆహారకొరతకు కారణాలను విచారించడానికి పాకిస్థాన్ ఫెడరల్‌కోర్టు న్యాయమూర్తులతో కూడిన ఒక విస్తృతిక విచారణసంఘం యేర్పరచాలి" అని సభవారు చేసిన తీర్మానంకోరుతున్నది

పాకిస్థానుకు మూడులక్షలటన్నుల ధాన్యం లోటువచ్చిందని ఆహారశాఖవారి లెక్కలను పరిశీలించి ఎత్రికాప్రతినిధులు కనుగొన్నారు

గంటల పంచాంగం

శుభకృత్ సంవత్సర ఆషాఢ బహు షష్ఠి
1952 సం॥జూలై 12 శనివారం
శ్రీ మతి రా 11-20 లుభా ప 1-30
వర్జ్యం రా10-41ల 12-13కు
బహు సప్తమి జూలై 13 ఆదివారం
శ్రీ సప్తమి రా 9-48 ఉభా ప 12-27
వర్జ్యం రా 12 18 ల 1-47 కు

ఆంధ్రపత్రిక

ఒకరు లేయని యొకరింపని పరవర యనియును తన మనంబున కగు జా వొదులు పనిచేయుటనికి పరాయణము పరమార్థపరమము కెంపన్ (మహాభారతము)

నందన సం॥ ఆషాఢ బహు షష్ఠి
శనివారం

ఉపాధ్యాయులు

ఉపాధ్యాయుల స్థితిగతులు ఏకూత్రం సంతృప్తికరంగా లేవనే విషయాన్ని ఎవరూ కాదనలేరు తమ పరిస్థితుల అభివృద్ధికోసం వారు సాగిస్తున్న ఆందోళనను ఎవరూ ఆక్షేపించలేరు ప్రభుత్వానికి వారు తరుచూ సమర్పించే విజ్ఞప్తుల పట్ల సానుభూతిచూపని వారు కూడా వుండరు ఐతే పర్యవసానంగా వారి పరిస్థితులు యథాప్రకారంగానే వుండిపోతున్నవి, వారి సమస్యలు అవరిష్కృతంగానేనిలచిపోతున్నవి

ప్రాథమిక, సెకండరీ పాఠశాలల ఉపాధ్యాయులు జీతాల హెచ్చింపుకై అందజేసిన విజ్ఞప్తిని ప్రభుత్వం పరిశీలించిందా అని మొన్న అసెంబ్లీలో ఒక సభ్యుడు వేసినప్రశ్నకు విద్యామంత్రి ఎం వి కృష్ణారావుగారు ప్రస్తుతపరిస్థితులలో ధనాభావం కారణంగా ఆపని సాధ్యపడదని ఖండితంగా సమాధానం ఇచ్చారు గ్రాంటు స్కూళ్లలోనూ, ప్రాథమిక పాఠశాలల్లోనూ రకరకాల తక్కువ జీతాలమీద పని చేస్తున్న చిన్న ఉపాధ్యాయులవేతనాలను సమన్వయపరచడానికి మాత్రమే ప్రభుత్వం ఆలోచిస్తున్నదని కూడా విద్యామంత్రి ఇదే సందర్భంలో స్పష్టపరిచారు

నాన్ గెజెటెడ్ ఉద్యోగులతోపాటు అన్నితరగతుల ఉపాధ్యాయుల పిల్లలకుకూడా ప్రభుత్వం విద్యాసౌకర్యం కలుగజేయడం హర్షించదగిన విషయమే అయినప్పటికీ, ఉపాధ్యాయుల వేతనాలను క్రమబద్ధం చేయవలసిన బాధ్యత కూడా ప్రభుత్వంమీద వున్నది

ఉపాధ్యాయుల స్థితిగతులను అభివృద్ధి చేయడానికి ప్రావిడెంట్ ఫండ్-జీవిత భీమా పద్ధతులను అమలు జరపాలని ప్రభుత్వాలోచనలో వున్నట్లు విశ్వనాథంగారి ప్రశ్నకువిద్యామంత్రి బదులు చెప్పారు జాతీయ నిర్మాణ అవసరాలతో సంబంధంవున్న ప్రతి వృత్తిలోనూ ప్రావిడెంట్ పద్ధతి వుండితీరవలసిందే ప్రభుత్వం ఇందుకు పూనుకోబోతున్నందుకు అభినందించక తప్పదు కాని, సంతృప్తికరమైన, క్రమబద్ధమైన వేతనాల విధానం ముందు అమలుజరిగితేనే, ఇతర ఎత్తులు ఆచరణవల్ల ప్రయోజనం వుంటుంది

దేశ భవిష్యత్ బాధ్యతలను నిర్వహించవలసిన బాలబాలికల మనోగత భావాలకు రూపురేఖలు దిద్ది చిత్తవంస్కారాన్ని కలిగించవలసిన భారం ఉపాధ్యాయులది అట్టి ఉపాధ్యాయ వృత్తిలోకి సమర్థులైన వారు రావడంలేదనే వాదన కూడా ఒకటి వున్నది ఆర్థిక దృష్ట్యా వృత్తిని ఆకర్షణీయంగా చేసినప్పుడే అర్హులు, సమర్థులు అందులో ప్రవేశించడం జరుగుతుందన్నది అందరూ అంగీకరించే విషయమె

తీరని అసంతృప్తితో బాధపడుతూ, తన బాధ్యతలను తాను సక్రమంగా నిర్వర్తించని ఉపాధ్యాయుడు దేశభవిష్యత్తుకే ప్రమాదకారకుడనే విషయాన్ని ప్రభుత్వం విస్మరించకూడదు

కాబట్టి చిన్న పెద్ద ఉపాధ్యాయులందరి వేతనాలను క్రమబద్ధం చేయడానికి ప్రభుత్వం సమగ్రమైన సంతృప్తికరమైన పథకాన్ని సాధ్యమైనంతి త్వరలో అన్వేషించాలి

హరిజనులకు ఉచిత విద్యా సౌకర్యాలు

విద్యామంత్రి కృష్ణారావుగారి సమాలోచనలు

మదరాసు, జూలై 10 విద్యా సంస్థలకు జీతాల క్రింద వచ్చే ఆదాయం నష్టమును భర్తీచేయుటకు రుసుంచీ, హరిజనులకు విద్యా వేతనములను పునరుద్ధరించుట గురించీ చర్చించుటకు జూలై 8 తేదీ విద్యామంత్రి శ్రీ యం వి కృష్ణారావుగారు ఒక సమావేశం జరిపారు సహకార మంత్రి శ్రీ డి పంటీపయ్య, అసెంబ్లీ స్పీకరు శ్రీ కె శివమబ్బుగం పిళ్లై, విద్య (గ్రామోద్ధరణ శాఖల కార్యదర్శులు, విద్యాశాఖ డైరెక్టరు, హరిజనాభ్యుదయ డైరెక్టరు హాజరయ్యారు.

విరుదినగరలోని విద్యాసంబంధ సలహాల నిబంధన 92 క్రింద జీతం మినహాయింపు అర్హతకు లోబడి, ముందుగ జీతము పెంచిన వత్సరం తేడుండా హరిజనులను రాష్ట్రంలోని విద్యాసంస్థలలో చేర్చుకోవాలని కళాశాలలకు యితర పట్టికి విద్యాసంస్థలకు విద్యాశాఖ డైరెక్టరు సర్క్యులరు జారీ చేయాలని నిశ్చయించబడింది

విద్యాసంస్థలకు వచ్చే వత్సరము సంవత్సరాంతమునకు గాక 8 నెలల కొకసారి లెక్కకట్టి విద్యాసంస్థల యాజమాన్యములకు ముదరా ఇవ్వాలని కూడ సమావేశంలో నిశ్చయించారు పరిహారం వత్సరాలంలో చెల్లించుటకు వీలుగ 8 నెలలు పూర్తికాగానే అవసరమైన వివరాలు యాజమాన్యములు తెలియచర్చవలసివుంటుంది

విద్యా సంస్థలలో హరిజనాభ్యుదయ శాఖవారి విద్యావేతనములతో చదివే వారికి పునరుద్ధరిణ నియమములు వర్తింపచేసి విద్యావేతనములు కొనసాగించబడతవని విద్యాసంస్థలకు హామీయిస్తూ అట్టి విద్యార్థులను డిపాజిటు, ప్రత్యేకరుసుములు అడగకుండా హాస్టళ్ళలో చేర్చుకోవాలని హరిజనాభ్యుదయ డైరెక్టరు సర్క్యులరు జారీ చేయాలని కూడ నిశ్చయించారు ఈసందర్భంలో హరిజనాభ్యుదయ డైరెక్టరు హామీయిగాన విద్యార్థులను హాస్టళ్లలో చేర్చుకోవలసిందని విద్యాసంస్థల అధికారులకు వుత్తరువు చేయవలసిందని విద్యాశాఖ డైరెక్టరుకు కోరారు

స్టేట్ కౌన్సిల్‌లో చర్చనీయాంశాలు

న్యూఢిల్లీ, జూలై 8 భారత రాష్ట్రపరిషత్తులో ప్రధానంగా చర్చకు రావలసిన తీర్మానంగా రైల్వే పునర్వ్యవస్థీకరణనుగూర్చిన తీర్మానం బ్యాలెట్‌లో నెగ్గింది

బిలాస్‌పూర్ కేంద్ర కార్యాలయంగా, పూర్వం బి ఎన్ రైల్వేలో కొనుగోలున్న ఈ సెక్షనునుగూర్చి పునర్వ్యవస్థీకరణంలో కొంత మార్పు చేయాలని ఈ తీర్మానంకోరుతున్నది రాష్ట్ర పరిషత్తు జూలై 14వ సమావేశమౌతుంది

జూలై 16వ తేదీనాడు రాష్ట్ర పరిషత్తులో ఆంధ్ర రాష్ట్ర నిర్మాణాన్ని గూర్చిన అవధికార తీర్మానం చర్చకు వస్తుంది 16వ తారీఖు అనధికార తీర్మానాల చర్చకు కేటాయించబడింది ఇట్టి తీర్మానమే ఇంకొకటి జూలై 24వ చర్చకుగాను నెగిందిగాని, 16వ తేదీనాటి చర్చకు వచ్చేతీర్మానం ఒకటి వున్నందువల్ల దీనికి అనుమతి లభించకపోవచ్చునని భావించబడుతున్నది జూలై 21వ తేదీనాడు భాషాప్రయుక్త రాష్ట్ర తీర్మానం ఒకటి చర్చకు బ్యాలెట్ ప్రకారం రావలసి వుంది కాని దీనికికూడా పైదానికి పట్టినగతే పటగలదని అనుకుంటున్నారు ఇవిగాక ఆస్సాంకు సహాయం చేయడాన్ని గూర్చి త్రిబరూచ్ తీర్మానము, సాహిత్యానికి పోత్సాహం కల్గించడాన్నిగూర్చి శ్రీ కె రామారావు తీర్మానమూ వున్నాయి

నెల్లూరు రాయలసీమ శాసనసభ్యుల విజ్ఞప్తి

మదరాసు, జూలై 11 రాయలసీమ సత్వర ఆర్థికాభివృద్ధిని రాయలసీమ ప్రజలకోరుతోందని ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి రాయలసీమ వాసులు వ్యతిరేకులుగా దనీ, మద్రాసులేని ఆంధ్ర రాష్ట్రగ కూడదనే రాయలసీమవాసుల మనోభావాన్ని, పరిపాలనాపరమైన అసౌకర్యాన్ని పరిహరించి రాయలసీమ ప్రజలకు ఆర్థికాభివృద్ధి కలిగించడానికి ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవలసిందని రాయలసీమ శాసనసభ్యులు కొందరు ఒక విజ్ఞప్తి పంపుతున్నారనీ, దీనిపై రాయలసీమ శాసనసభ్యుల సంతకాలు చేస్తున్నారనీ తెలుస్తోంది

క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ సవరణ బిల్లు: ప్రభుత్వ విజయం

ప్రతిపక్ష సభ్యుల నిరుపయోగ ప్రాతికూల్యం

న్యూఢిల్లీ, జూలై 10 క్రిమినల్ ప్రొసీజరు కోడు (సవరణ)బిల్లు పార్లమెంటుచేత ఆమోదింపబడకుండా చూడాలని ప్రభుత్వ ప్రతిపక్షులు చేసిన గట్టిప్రయత్నం చేపారుగాని అది సాగిరాలేదు ఈ బిల్లువల్ల అక్రమంగా జరిపిన సభలను, సమావేశాలను చెదరగొట్టడానికి ఇప్పటిలాగా సైన్యం ఒక్కదాన్ని సహాయాన్నే గాక, విమాన, నౌకాబలాల సహాయాన్ని గూడా మేజిస్ట్రేటులు పొందగల సావకాశం కల్గుతున్నది

ఈ బిల్లుమీద చర్చజరిగిన పందర్భంలో ప్రతిపక్షులు రెండుసార్లు బహిర్బహిర ప్రదర్శనకు పూనుకోవలసివచ్చారు ఒకటి చర్చను ముగింపుకు తేవడానికి ఒక ప్రతిపాదనను తెచ్చిన పందర్భంలో రెండు ఈ బిల్లునుగూర్చి చర్చ జరపవలసిందని హోంమంత్రి ప్రతిపాదించినప్పుడు, ఈ రెండు పందర్భాలలో ప్రభుత్వపక్షం అత్యధిక సంఖ్యాబలంతో నెగ్గింది

ప్రతిపక్షంవారు ఈ బిల్లును ప్రజాభిప్రాయం నిమిత్తం ప్రకటించవలసిందని ఒక ప్రతిపాదన చేసారు ఈ ప్రతిపాదనకు అనుకూలంగా 82 ఓట్లు వచ్చి విగిపోయింది ఈ ప్రతిపాదనకు అనుకూలంగాను ప్రతికూలంగానూ ఓటుచేసినవారి పేర్లను రికార్డులలో నమోదు చేయవలసిందని కమ్యూనిస్టు శ్రీ ఏ కె గోపాలన్ అడిగాడు డిప్యూటీ స్పీకరు ఆవని చేయించడం, చేయించకపోవడం, తనపని అని, ఒకరు తన ధర్మాన్నిగూర్చి తెలుపుచెప్పనక్కరలేదని సమాధానం చెప్పారు

ఈ బిల్లుమీద చర్చలో మాట్లాడుతూ శ్రీ ఏ కె గోపాలన్ బిల్లును ప్రతిఘటించారు. దేశంలో పరిస్థితులను బట్టి చూస్తే ఈ బిల్లు, ఈ సవరణ అనవసరం, ఇది ప్రజలకు వ్యతిరేకమైన బిల్లు పార్టీలు సమావేశం కావడం ఎన్నడూ అక్రమంకాదు అని ఆయన అన్నారు ప్రస్తుతం మేజిస్ట్రేటులకు వున్న అధికారాలతోనే, అట్టి అక్రమ సభలను చెదరగొట్టవచ్చునని, ఇంతవరకు తెమకు ఇచ్చిన అధికారాన్ని మేజిస్ట్రేటులు దుర్వినియోగ పరుస్తూనే వచ్చారని, అందువల్ల ఇట్టి అధికారాలను అధికంగా వారికి సంక్రమింపచేయడం తగదని శ్రీ గోపాలన్ అన్నారు దేశంలో పరిస్థితులు బాగుండవప్పుడు ప్రజలు తెమ అసంతృప్తి ప్రదర్శనాలద్వారా, ఊరేగింపులద్వారా ప్రకటించుకోవడం గూమూలని, ప్రస్తుతం పరిస్థితులు దేశంలో ఏమీ బాగుండలేదు గనుక అట్టి ప్రదర్శనాలను అరికట్టడానికి ఈబిల్లు తీసుకురాబడుతున్నదని, ఇందువల్ల ప్రభుత్వంపట్ల ప్రజలకు ద్వేషం ఎక్కువ అవుతుందని శ్రీ గోపాలన్ హెచ్చరించారు

సర్దార్ ఆత్మసింగ్ మాట్లాడుతూ దేశంలో శాంతి భద్రతలను కాపాడే నిమిత్తం ప్రభుత్వం ఎట్టివనిని చేసినా, కమ్యూనిస్టులు గగ్గోలుపడుతూ వుండటం తెమకు అర్థంకాకుండా వున్నదని, అందువల్ల వీరు తిరిగి హింసాకాండకు ఉపక్రమించే ఆలోచనలో పడుతున్నట్లు అనుమానించవలసి వస్తున్నదని అన్నారు డా॥ జయసూర్యా మేజిస్ట్రేటులు ఈ అధికారాన్ని దుర్వినియోగం చేయరన్న హామీ వుండటం అవసరమని సూచించారు

ఈ బిల్లువల్ల పౌర స్వాతంత్ర్యాలకు ముప్పు వాటిల్లుతుందని డా॥ శ్యాంప్రసాద్ ముఖర్జీ వాదించారు అదికాక, ఈ అధికారాన్ని మేజిస్ట్రేటులు దుర్వినియోగం చేయవచ్చునన్న భయాన్ని గూడా ఆయన వ్యక్తంచేశారు ఇంగ్లండులో వున్న ఇటి శాసనాలను గురించి మాట్లాడుతూ ఇట్టి సైనిక సహాయం అతి ఉత్కట మైన సమయాల్లో మాత్రమే గ్రహించాలని స్పష్టంగా వాటిలో చెప్పబడి వున్నదని, యిచ్చట గూడా అట్లా స్పష్టంగా వాటి ఉపయోగాన్ని గూర్చిన నిర్వచనం వుండాలని డా॥ ముఖర్జీ సూచిస్తూ, ఈ బిల్లును సెలెక్టు కమిటీకి పంపవలసిందని కోరారు

పెజంట్సు వర్కర్సుపార్టీ తాలూకు శ్రీ పెరాలే మాట్లాడుతూ దేశంలో విప్లవం వస్తుందనే భయంతో ప్రభుత్వం ఈ బిల్లును తెస్తూ ఉన్నదని ఇరితకు ముందు ఇతర దేశాలలో ఇట్టి బిల్లులను తెచ్చిన జారుచాంగైషేల వంటివాళ్లే అపజయం పొందిన సందర్భాలు కన్పిస్తూవుండగా ఈ దేశంలో డా॥ ఖట్జూ జయంపొందిన గలడన్నది అనుమానమని ఒక చిన్న ఉపన్యాసం ఇచ్చివేశారు

పండిత శాస్త్రీ దాస్ భార్గవా బిల్లును సమర్థిస్తూ, ఈ ఇట్ట అధికారాలను దుర్వినియోగం చేయకుండా చూచే విధి నిషేధాలు క్రిమినల్ ప్రొసీజరు కోడులో ఎన్నో వున్నాయని వివరించేపారు దేశంలో శాంతిభద్రతలకు ముప్పు వాటిల్లినప్పుడు, ఇట్టి బిల్లులో నిమిత్తం లేకుండా సేనా ప్రభుత్వపు అసాధారణ స్థితి ప్రకటించి, సైన్యం సహాయాన్ని తీసుకుచ్చునని డా॥ ముఖర్జీ చేసిన ఒకవాదాన్ని ఖండిస్తూ, అట్టి పరిస్థితి ఎప్పుడోగాని ఏర్పడదని అది అయి వా ఏదో మహా అవాంతరం ఏర్పడ్డప్పుడే రాష్ట్రపతిక అట్లాచేయగల అధికారం వున్నదని, అల్పకులైన అవసరాలపట్ల అది పట్టదని పండిత భార్గవా వివరించారు బిల్లును సెలెక్టు కమిటీకి పంపితే తన కేమీ అభ్యంతరం లేదని ఆయన అన్నారు

క్రిమినల్ బిల్లును సమర్థించారు మేజిస్ట్రేటు ఎట్టి అధికారాలను దుర్వినియోగం చేయకుండా క్రిమినల్ ప్రొసీజరు కోడులో ఎన్నో విధి నిషేధాలు వున్నట్లు ఆయన స్పష్టంచేసారు దేశం శాంతిభద్రతలకు భంగం వాటిల్లితే దేశం గౌరవానికి ముప్పు తట్టకుండా, సామాన్యమైన పోలీసు బలంతో దాన్ని సత్వరబాటు చేయడం అసాధ్యంగా కన్పించినప్పుడు, మేజిస్ట్రేటులకు మూడువిధాలయిన సైన్యంసహాయాన్ని అర్థించే అధికారం వుండాలని, ఇప్పుడు ఈ అధికారాలను ఇచ్చినంతమాత్రంచేత వీటిని దుర్వినియోగపరచడం ఎక్కువైపోతుందని చెప్పడానికి సావకాశం ఏమీ లేదని ఆయన వివరించేపారు

హిందూ మహాసభ డా॥ ఖరే బిల్లును ప్రచారానికి పెట్టాలని కోరుతూ, కాంగ్రెసును, కాంగ్రెసు ప్రభుత్వాన్ని దుయ్యబట్టడం ప్రారంభించి వీరు రామరాజ్యానికి బదులు రావణరాజ్యాన్ని స్థాపిస్తున్నారని ఉపన్యాసం మొదలుపెట్టారు కాంగ్రెసు వాదులకు బయట అహింసను గూర్చి ఉపన్యాసాలను ఇచ్చుట పార్లమెంటులో ఆయుధాలను గూర్చి ఉపన్యాసాలను ఇవ్వడం మామూలైపోయిందని డా॥ ఖరే అన్నారు శ్రీ ఆర్ జి దూతే బిల్లును సమర్థిస్తూ, కలకత్తాలోను తెలంగాణాలోను కమ్యూనిస్టులు సాగించినమారణకాండవల్లనే దీని అవసరం ఎక్కువైనదని చెప్పారు శ్రీ టి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ బిల్లు చాలా ఉచితమైనదని అల్లరులను అణచడానికి సైన్యం అవసరంపైతే దాన్ని వాడటంలో తప్పు ఏమీ లేదని అన్నారు

ఈ సందర్భంలో చర్చలోకల్పించుకొని, ఈ బిల్లులో విమానబలాలను బాంబులువేయడం కోసమున్నూ, నౌకాబలాన్ని కాల్పులు సాగించడం కోసమున్నూ వాడతారని ఎచ్చటా లేదని, ఎప్పుడైనా మేజిస్ట్రేటుకు ఈ బలాలు అవసరమని తట్టితే, వాటిని ధూమి బలాలకువలెనే వినియోగించవలసివుంటుందని సభవారికి తెలియచెప్పారు ఈ వివరణ అనంతరం డిప్యూటీ స్పీకరు సభ్యులను బిలులోని విషయాన్ని గూర్చి హోంమంత్రి వివరణమీరకే చర్చ సాగించవలసిందని కోరారు అయితే శ్రీ పి పి రాఘవయ్య (కమ్యూనిస్టు) మతూలుపార్టీ ప్రచారం ధోరణిలో పడేటప్పటికి డిప్యూటి స్పీకరుఆయన్ను మందలించవలసివచ్చింది సోషలిస్టు ప్రజాపార్టీ తాలూకు బాబురాం హరాయ్ సింగ్ ఇదేగనుక ప్రజాప్రభుత్వమైతే ఇట్టి శాసనాలు అవసరమన్నారు హైద్రాబాదులో పోలీసుప్రభుత్వం పెట్టడాన్ని గూర్చి కొంత ఉపన్యాసం సాగించారు

చర్చ ఇచ్చటికి వచ్చేసరికి ముగింపు తీర్మానం ప్రతిపాదింపబడగా ప్రతిపక్షంవారు దాన్ని ప్రతిఘటించారు తీర్మానాన్ని ఓటుపెట్టగా అనుకూలంగా 254 ఓట్లువచ్చి నెగింది

చర్చకు హోంమంత్రి డా॥ ఖట్జూ సమాధానం ఇచ్చారు ఈ చర్చ కొంతి పుంకును బ్రహ్మరాక్షసిని తేయడంగా జరగడంపట్ల ఆశ్చర్యాన్ని ఆయన వెల్లడించారు ఈ బిల్లును ప్రత్యేక ఒక్క మేజిస్ట్రేటు అవసరమని భావించినప్పుడు, వారికి, పదాతిసైన్య యొక్క సహాయాన్నే గాక, సైన్యంలోని అన్నిశాఖల సహాయం లభ్యమయ్యేటట్లు చేయడమే అని డా॥ ఖట్జూ వివరించారు ఈ బిల్లుపరిమిత ప్రయోజనం కల్గినదని,నిర్దేశంగా పేర్కొనబడిన అవసరాలకు మాత్రమే అంటే అక్రమ సమావేశాలను చెదరగొట్టడానికి మాత్రమే ఉపయోగించెదని ఆయన వివరించేశారు

అదీకాక, 1898లో ఈ చట్టాన్ని చేసినప్పుడు దేశానికి విమానబలాలు గాని నౌకాబలాలుగాని లేవు అందువల్ల అప్పుడు వాటిని ఈ చట్టంలో ఇందునిమిత్తం చేర్చడం సాధ్యమైందికాదు ఇప్పుడు అవి వున్నాయిగనుక మామూలు పద్ధతిలో, వాటినిగూడా ఈ సవరణద్వారా అందులో చేరుస్తున్నాం ఇందులో అర్థంకానిదిగాని కష్టమైనదిగాని ఏమీలేదు ప్రతిపక్షం వారి ఉపన్యాసాలుచూస్తే అసలు విషయాన్ని గూర్చినవిగాక, ఇతరమైన విగా వున్నట్లు వున్నాయి అందువల్ల వారుతెచ్చిన ప్రచారం తీర్మానాన్ని నేను ప్రతిఘటిస్తున్నాన అని ఆయన అన్నారు

ఈ బిల్లును ప్రజాభిప్రాయానికి పంపాలన్న తీర్మానాన్ని శ్రీ వేలాయుధం తెచ్చారు ఓటుకుపెట్టగా అది విగిపోయింది మరికొంతిమంది సభ్యులు కొన్ని వివరణలు అవసరమని కోరారు బిల్లుమీద క్లాజువారీచర్చ జరిగేటప్పుడు ఆవిరమణలను కోరవచ్చునని డిప్యూటీ స్పీకరు సమాధానం చెప్పారు

కేంద్ర సెక్రటేరియట్ పునర్నిర్మాణం

కట్జూ వివరణ

న్యూఢిల్లీ, జూలై 9 ఎస్టిమేట్సు కమిటీవారి సిఫార్సులను పురస్కరించుకొని కేంద్రప్రభుత్వ కార్యాలయాన్ని పునర్నిర్మించడానికి గాకు కొనసవలసిన చర్యలను గూర్చి హోంమంత్రి డా॥ కటూ సోమవారం పార్లమెంటులో ఒక ప్రకటన చేసారు

ఈ ప్రకటనలో ఆయన ఆ కమిటీ వారు తమ నివేదిక రెండో భాగంలో చేసిన ఏడు ముఖ్యమైన సిఫార్సులను గూర్చి ప్రస్తావించి, వాటిని అమలు జరపడానికిగాను ప్రభుత్వంతీసుకున్న చర్యలను వివరించారు

అన్ని ప్రభుత్వ శాఖలు కలిసి కట్టుగా పని చేయగల విధంగా కేంద్ర ప్రభుత్వ కార్యాలయాన్ని పునర్నిర్మించడం, సన్నిహిత సంబంధంగల శాఖలను ఒకే ఒక అధిపత్యం క్రిందకు తీసుకురావడం, ఒక రాష్ట్రం నుంచి అరువు తెచ్చుకున్న ఉద్యోగులను ఆ పని పూర్తి కాగానే తిరిగి ఆరాష్ట్రాలకు పంపివేయడం, సందేశహరుల పద్ధతిని ప్రవేశపెట్టడం, విరి అర్హతలను, వాటిని నిర్ణయించడం, పని త్వరగా అయ్యేటట్లు చూడటం, ఉద్యోగులకు లైబ్రరీ ప్రభృతి సౌకర్యాలను ఏర్పాటు చేయడం ఇట్టి ఈ నివేదిక సిఫార్సులలో పేర్కొనబడి వున్నాయి

ఈ సందర్భంలో హోంమంత్రి ఈ మధ్య జరిగిన మంత్రిత్వశాఖల పరిశీలనాన్ని, కొత్తశాఖల సృష్టిని పేర్కొని, ఈ విధంగా ఇవి అమలు జరుపబడుతున్నాయని చెప్పారు ఇట్లాగే ప్రభుత్వం తాలూకు అన్ని శాఖల్లోను ఈ పరిశీలనాన్ని గూర్చి సిఫార్సులను అమలు జరపడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆర్థికశాఖ, హోంశాఖలను ఎట్లా పునర్నిర్మిస్తే బాగుంటుందో సూచించవలసిందిగా నిపుణులైన ఉద్యోగులు కోరబడినని, ఆయన చెప్పారు అట్లా ఆహార, వ్యవసాయ శాఖల విషయంలో జరుగుతున్నట్లు డా॥ ఖట్జూ వివరించేపారు

మద్రాసు మంత్రులతో ఆర్థిక సంఘ చర్చలు

మదరాసు, జూలై 9 ఇండియా ప్రభుత్వం నియమించిన ఆర్థిక కమిషన్ ఇవ్వాళ సెక్రటేరియట్ వద్ద రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులతో సంప్రదింపులప్రారంభించారు కమిషన్ సభ్యులు ముఖ్య మంత్రిని ఆర్థిక మంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యం గార్లను కలుసుకుని స్థానికసంస్థల కమిషన్ కార్యపరిమితిగూర్చి రాష్ట్రీయ అవసరాలనుగూర్చి చర్చించారు వీరు ప్రభుత్వ చీఫ్ కార్యదర్శి, ఆర్థిక కార్యదర్శి, రివెన్యూ కార్యదర్శి రివెన్యూ బోర్డు సభ్యులను కూడ కలుసుకున్నారు రాష్ట్ర ప్రభుత్వ ఆదాయ వ్యయ, వ్యవసాయ సంస్కరణలలో లభవు విసుగులు వాణిజ్య పన్నుల నిర్వహణ గూర్చి పరిశీలించారు రేపుకూడ కమిషన్ సభ్యులు ఉద్యోగులతో చర్చలు జరుపుతారు

ఆంధ్రవిశ్వవిద్యాలయం

బి ఎస్ సి (ఆనర్స్) పరీక్షా ఫలితాలు

ఈ సంవత్సరం మార్చి ఏప్రిల్ నెలలో జరుపబడిన బి ఎస్ సి (ఆనర్స్) పరీక్షలో యీ దిగువ నెంబర్లుగల విద్యార్థులు ఉత్తీర్ణులైనారు

బి ఎస్ సి ఆనర్స్ పార్టు II
కెమిస్ట్రీ జియాలజీ మెయిన్
పేపర్స్ పల్చిడియరీ

ప్రథమశ్రేణి 320 321 324 325 326 328 332 333 334 339 418 420 424 426

ద్వితీయశ్రేణి 323 331 336 337 338 341 342 343 417 419 421 422 423

తృతీయశ్రేణి 321-ఎ 322 327 329 330 335 340 425

కెమికల్ టెక్నాలజీ మెయిన్ పార్టు I పేపర్స్

ప్రథమశ్రేణి 448 449 451 456 464

ద్వితీయశ్రేణి 439 440 441 443 445 454 462 466 468 471

తృతీయశ్రేణి 447 456 459 460 469 472

ఈ నెంబరు 446 విద్యార్థి ఫలితం తరువాత ప్రకటింపబడును

కూతురి నివ్వనందుకు ఉద్యోగంనుంచి బర్తరఫ్

కీలాంగ్ జూలై 10 కూతుర్ని తనకిచ్చి పెళ్లిచేయవలసిందిగా అంగీకరించనందన్న కారణంతో కింది ఉద్యోగి మీద తప్పుడు నేరాలు మోపి పదవి నుంచి బర్తరఫ్ చేసిన ఒక అధికారిదు రాగతంబయటపడ్డది కాని అస్సాం గవర్నరు కౌలత్ రాం గారు జోక్యం కలిగించుకుని అన్యాయం జరక్కుండా చేశారు

అస్సాం సైప్లస్ ఆఫీసులోని ఒక అధికారి తనకింది వుద్యోగిని తనకు కూతురినిచ్చి పెళ్లి చేయవలసిందని కోరాడు దానికి ఆకింది ఉద్యోగి నిరాకరిస్తూ, సాంఘికంగా అధికారి కన్నా తనది పైస్థాయి అని అన్నాడట దానమీద అధికారిపగబట్టి కింది ఉద్యోగికి మతి స్థిరంగాలేదని ఎచ్చి ఆస్పత్రి డాక్టర్ల దగ్గరకు పంపించాడు కాని డాక్టర్లు పరిశీలించి, అతడు పరిగానే ఉన్నట్లు తేల్చారు

ఈ ఉపాయం విఫలమైనందువల్ల అధికారి ఆ ఉద్యోగిని మరొకచోటికి బదిలీచేసి, తప్పుడు నేరాలమీద బర్తరఫ్ చేయించాడు కాని కింది ఉద్యోగి దరఖాస్తుమీద గవర్నర్ జాలత్ రాం జోక్యం కలిగించుకుని అతడికి తిరిగి ఉద్యోగం ఇప్పించారు

హైద్రాబాదు అమ్మకంపన్ను చట్ట సవరణ బిల్లుకు ఆమోదం

చేనేత వస్త్రం, చేపలు, మందులపై పన్ను పడకుండా ఏర్పాటు

(ఆంధ్రపత్రిక విలేఖరి)

హైదరాబాదు, జులై 10

హైదరాబాదు జనరల్ సేల్స్ టాక్స్ ఆక్టు (3-వ సవరణ) బిల్లును నేడు అసెంబ్లీ ఆమోదించింది ఈ బిల్లువల్ల సేల్సు టాక్సు రేటు రూపాయి 2 పైసలనుంచి 4 పైసలకు పెరుగుతుంది

అఖిలభారతి చరఖాసంఘం సర్టిఫై చేసిన వస్త్రాలు తప్ప మిగతావారు అమ్మే గజం రూ 3/- లకు లోపుగా వుండే, చేనేతబట్టపై ఈ పన్ను పడరాదని పి డి ఎఫ్ వాయిపరు బి డి దేశపాండే ప్రతిపాదించిన సవరణను ఆర్థికమంత్రి ఆమోదించారు

అఖిలభారతి చరఖాసంఘం సర్టిఫై చేసేవస్త్రాలు అమ్మే వరుకులతో చేతితో నేసినబట్టపై కూడా పన్ను వుండదు

చేపలు, మందులపై కూడా ఈ పన్ను పడరాదన్న సవరణను కూడా ఆర్థికమంత్రి ఆమోదించారు

బిల్లుపై చర్చకు సమాధానమిస్తూ ఆర్థికమంత్రి డాక్టర్ మేల్కోటే ఇల్లా ప్రసంగించారు పేల్సుటాక్సు హెచ్చింపులను రాజకీయ దృక్పథంతో చూడరాదు దిసుమతి కాలకర్దనను దృష్టిలో పెట్టుకొని ఆలోచించాలి ఆసుంకాల కర్దనవల్ల ప్రజలకు 4% వరకూ లాభం కలిగింది ఈ టాక్సు హెచ్చింపులవల్ల దానిని 2 1/2% కు తగించాము ఇది ఏరీతిగాచూసినా కొత్తపన్ను అనిపించుకోగు వాస్తవానికి సుంకాలు వున్నట్లయితే వాడకందార్లకు ఎక్కువభారంగావుండేది మిల్లుబట్టమీద ఈ పన్ను వుండకూడదన్నారు ప్రభుత్వం చేనేత పరిశ్రమను ప్రోత్సహింపదలుస్తోంది ప్రతిపక్షంవారు మిల్లుబట్టపై పన్నువద్దన్నారంటే పెట్టుబడిదారులకు తోడ్పడుతున్నారన్నమాట

జాగీర్ల రద్దు విషయంలో హైద్రాబాదు ముందడుగువేసింది భూసంస్కరణలకు కూడా మార్గం చూపనున్నది వ్యవసాయరంగం నిరుద్యోగతను పోగొట్టలేదు చేనేతపరిశ్రమ అందుకు ఎంతో ఉపకరిస్తుంది ప్రభుత్వం చేనేతవానికి తోడ్పడి, నిరుద్యోగం తొలగింప తలుస్తున్నది

దేశపాండే, మిల్లుబట్టపై పన్ను సామాన్యమానవునికి భారంగా పరిణమిస్తుందన్నారు ఎ రాజారెడ్డి, కె ఎల్ నరసింహారావు, అబ్బూర్ రత్నోన్, జి రాజారావు, అన్నాజీరావుగారావే బిల్లును వ్యతిరేకిస్తూ ప్రసంగించారు మాణిక్ చంద్ పహాడీ, ఎల్ ఆర్ గణేరిలాల్ బలపరుస్తూ మాట్లాడారు టాక్సురేటును హెచ్చించేచోట్లా బిల్లులో వుండవచ్చునా అన్న అంశంపై ఓటింపు తీసుకోవలసి వచ్చింది 81 మంది అనుకూలంగాను 70 మంది ప్రతికూలంగానూ ఓటుచేశారు

విదేశీమద్యం అన్నుకంపై పన్ను హెచ్చింపు ఆలోచన

రాష్ట్రంలో విదేశీమద్యం విక్రయానికి సంబంధించిన లెక్కలను పరిశీలించడం జరుగుతున్నదనీ, దానిపై అదనపుపన్ను విధించే విషయం ఆలోచిస్తారని ఆర్థికమంత్రి దేశపాండేకు సమాధానమిచ్చారు

షాపులచట్టం సవరణబిల్లు ప్రతిపాదన

కార్మికమంత్రి వల్లూరి బసవరాజు గారు నేడు, హైదరాబాదు షాపుల చట్టం సవరణబిల్లును అసెంబ్లీలో ప్రతిపాదించారు ఈ బిల్లుప్రకారం యజమానులు, తీసివేసిన ఉద్యోగులకు ఒక నెలలోజులతం ఇచ్చి తీరాలి 60 ఎండ్లవచ్చి ఉద్యోగ విరమణచేసే ఉద్యోగులకు సహాయ వేతనం ఇవ్వాలి అక్రమంగా మినహాయించుకొన్న జీతాలను రాబట్టుకొనేందుకు కూడా బిల్లులో వీలు లిగించారు

పంచవర్ష ప్రణాళిక ఖర్చు

ఈరాష్ట్రానికి పంచవర్ష ప్రణాళిక క్రింద అంచనా వేసిన ఖర్చు 4 53 కోట్లని ప్లానింగు మంత్రి బసవరాజు గారు నేడు అసెంబ్లీలో భగవాన్‌రావు (యుపా) గారికి సమాధానమిచ్చారు ఆమేరకు ప

టెండరు నోటీసు

నగరి పంచాయితీ ఆఫీసు,
చిత్తూరు జిల్లా

దినువ వివరించిన వాటిని సప్లయి చేయుటకు 21-7-52 తేది సా 5 గం టలవరకు గాని, అంతకు ముందు గ గాని సీలువేసిన కవర్లు స్వీకరింపబడును ఇతర వివరములు ఆఫీసు నుండి పనివేళలలో పొందవచ్చును

1 25 గాల్వనైజుడ్ కెత్తి తో టెలు 8' × 2' పొడవు సప్లయి చేయుట

నగరి 9 7-52 } (సం) డి కోటి రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు

బహుమతి

ఏ కారణం వలన పైంత కాలంగా నిలిచిపోయిన "చుంబకి రేచని ఏ ఉపయోగిస్తే 24 గంటలలో విరపాయంగా మలబంగా బహుమతి అవవచ్చును అమోఘంగా పని చేస్తుంది కాంట్రాక్టు వ్రాసి ఇస్తాము గవర్నమెంటు రిజిస్టర్డ్ గ్యారంటీడ్ రు 6 0 0

"దంపత్ సఖ" మీ ఇష్టానుసారం పంతాన నిగ్రహం అమోఘంగా పని చేస్తుంది విరపాయమైనది, శాశ్వత గుణ మిచ్చేది రు 6 0-0 తాత్కాలిక గుణ మిచ్చేది రు 3 0 0

పి పి అడ్డు 14 అడాటు ప్రత్యేకం శక్తి "మదన విలాస్ రసాయన్" వీర్య క్షయతను పరాల దౌర్బల్యం శక్తి హీనత మందగొట్టుతనం మున్నగు వాటిని అత్యద్భుతంగా పారదోలుతుంది 7రోజుల ఉపయోగిస్తేదాటి దాంపత్య సౌఖ్యాన్ని అనుభవించండి వెల రు 3 0 0

బాబులు ఇంగ్లీషులో వ్రాయవలెను

KAVIRAJ C KABYATIRTHA
70 cornwallis street Calcutta 6.

సి జే షేత్,
బందరువిధి, మద్రాసు 1

సర్ జీవన్ శిలాజిత్ లేహ్యము

శిలాజిత్ హిమాలయా పర్వతమునుంచి తీసి చైతన్యముఇచ్చు అపూర్వ మూలికలమంచి తయారుచేసినలేహ్యము. వాయువు వాతము వుష్ణము పిత్తము వీటన్నిటికిని గుణము విచ్చు లేహ్యము విద్యార్థులకు జ్ఞాపకశక్తియు హెచ్చును శరీరులకు దేహపుష్టి కలుగచేయును స్త్రీలకు కలుగునటువంటి సర్వ వ్యాధులను నివారించును

44 దినములకు డబ్బా 1 కి రు 5-4 0 22 దినములకు డబ్బా 1 కి రు 3 4-0
పోస్టేజి అదనము

నీలగిరి డిపో, 151, బియ్యంపేట రోడ్ - బెంగుళూరు సిటీ
అన్నలపైన నీలగిరి తైలమును నీలగిరి డిపోయందు అడగండి

నవ వికసిత పుష్పం వలె తాజాగా, మనోహరంగా ఉండండి...



హమాం
టాయిలెట్ సబ్బును వాడుడు

హమాం క్రొత్త సువాసన కలది మరియు ఎక్కువ కాలం మన్నును కూడా!

ది తాతా ఆయిల్ మిల్స్ కంపెనీ లిమిటెడ్ — తాతా తయారు

శ్రీకాకుళంజిల్లా ఈనాం రైతుల స్థితి

రివెన్యూమంత్రికి గౌతు లచ్చన్నగారి విజ్ఞప్తి

మదరాసు, జులై 9 శ్రీకాకుళం జిల్లా ఈనాం రైతుల తరఫున మదరాసు శాసనసభ కృషికార్ లోక్ పార్టీనాయకుడు గౌతు లచ్చన్న గారు రివెన్యూ మంత్రి శ్రీమాణిక్య వేలు నాయకర్ను కలుసుకుని ఈనాం రైతుల ప్రయోజనముల పరంగా ఆయనకు కొన్నిసూచనలు చేయవలసిన ఆవశ్యకత గూర్చి ఒక విజ్ఞప్తి సమర్పించారు

రాయబారవర్గంలో శాసనసభ్యులు శ్రీ మానుమంతు పల్లవారాయణదొర, లుకలాపు లక్ష్మణదాసు, పీసపాటి పుంజరికాశాచారి, శ్రీయుతులు కప్పగంతుల సుబ్బారావు, అప్పారావు, శ్రీకాకుళంజిల్లా ఈనాం రైతు సంఘ అధ్యక్షుడు శ్రీదుర్లి జమ్మనాయుడు మరి పదిమంది సభ్యులు వున్నారు మరో 45 మంది శాసనసభ్యులు విజ్ఞప్తిని బలపర్చారు

మదరాసు ఎస్టేటు ల్యాండ్ యాక్టులోని "ఎస్టేటు" అనే మాట నిర్వచనకు అవరణతీసుకుని రావలసిన అగత్యమును సవ్యచెప్పుటకు రాయబారవర్గం ప్రభుత్వానికు ఈవిజ్ఞప్తిని సమర్పించారు సుప్రీం కోర్టు, హైకోర్టు అందులో ముఖ్యంగా 1952 ఏప్రియల్ 22 తేదీన న్యాయ మూర్తులు కే సుబ్బారావు, డబ్ల్యు ఎస్ కృష్ణస్వామిగార్లు ఇచ్చిన తీర్పులవల్ల యిది అవసరమైందని ఈ తీర్పులవల్ల రైతులకు జీరాయితీ హక్కులు, శిస్తుతగ్గింపు చట్టం క్రింద సంక్రమించి లాభంపోయిందని విజ్ఞప్తిలో విన్నవించారు పంటనే తిసుకొని సవరించే యనియెడల లోకోర్టుల ద్వారా ఈనాం గ్రామాల రైతులను పెద్ద ఎత్తున భూమినుండి తొలగించేస్థితి ఏర్పడగలదని కనుక రాష్ట్రంలోని ఈనాం రైతులను రక్షించుటకు పంటనే శాసనంచేయటం ప్రభుత్వం వారి విధి యనికూడ విజ్ఞప్తిలో తెలియజేశారు

రివెన్యూమంత్రి విన్న పమును పావధానంగా విని ఈ విషయమై లీగలు డిపార్టుమెంటుతో సంప్రదించెదమని హామీ యిచ్చినట్లు తెలుస్తున్నది

విషప్రయోగంవల్ల చంటిపిల్ల మృతి

ప్రొద్దుటూరు, జూలై 9 5 తేదీన స్థానిక గవర్నమెంటు ఆస్పత్రికి వాకలి గంగడు అను వరదు చంటిపిల్లను చికిత్స నిమిత్తం తీసికొని వచ్చాడు ఆ చంటిపిల్ల ఆస్పత్రిలో మరణించింది శవపరీక్ష చేసినమీదట పిల్ల పైలుతుత్తెంవిషం మూలంగా చని పోయిందని తేలింది ఈ విషయంలో రంగమ్మ అను 20 సంవత్సరముల యువతిని పోలీసు అరెస్టుచేశారు కేసు విషయమై దర్యాప్తులు జరుగుచున్నది (స్వ వి)

గుంటూరులో స్త్రీల కళాశాల

ఫస్టుగ్రేడుకు మార్చుటా ప్రభుత్వ ఉత్తర్వు

గుంటూరు, జూలై 9 గుంటూరులోని ప్రభుత్వ స్త్రీలకళాశాలను యీ సంవత్సరంనుండి ఫస్టుగ్రేడు కళాశాల చేసినట్లు మద్రాసు ప్రభుత్వమునుండి ఉత్తర్వులు వచ్చినవి అయితే యీ సంవత్సరం బి ఏ తరగతులలో తెలుగు పెద్ద ఎత్తున భూమినుండి తొలగించేస్థితి ఏర్పడగలదని కనుక రాష్ట్రంలోని ఈనాం రైతులను రక్షించుటకు పంటనే శాసనంచేయటం ప్రభుత్వం వారి విధి యనికూడ విజ్ఞప్తిలో తెలియజేశారు

రివెన్యూమంత్రి విన్న పమును పావధానంగా విని ఈ విషయమై లీగలు డిపార్టుమెంటుతో సంప్రదించెదమని హామీ యిచ్చినట్లు తెలుస్తున్నది

విషప్రయోగంవల్ల చంటిపిల్ల మృతి

ప్రొద్దుటూరు, జూలై 9 5 తేదీన స్థానిక గవర్నమెంటు ఆస్పత్రికి వాకలి గంగడు అను వరదు చంటిపిల్లను చికిత్స నిమిత్తం తీసికొని వచ్చాడు ఆ చంటిపిల్ల ఆస్పత్రిలో మరణించింది శవపరీక్ష చేసినమీదట పిల్ల పైలుతుత్తెంవిషం మూలంగా చని పోయిందని తేలింది ఈ విషయంలో రంగమ్మ అను 20 సంవత్సరముల యువతిని పోలీసు అరెస్టుచేశారు కేసు విషయమై దర్యాప్తులు జరుగుచున్నది (స్వ వి)

ఆంధ్రరాష్ట్రంపై ప్రధాని నెహ్రూ ప్రకటన

ఆంధ్రమహాసభ కార్యవర్గ సమావేశం

మదరాసు, జులై 10 భాషాప్రయుక్త రాష్ట్రములగూర్చి ముఖ్యంగా ఆంధ్రరాష్ట్ర నిర్మాణముగూర్చి ఇటీవల పార్లమెంటులో ప్రధానమంత్రి నెహ్రూ చేసిన ప్రకటన దృష్ట్యా సత్వరంగా ఆంధ్రరాష్ట్ర నిర్మాణమునకు తీసుకొనవలసిన చర్యలను గురించి చర్చించుటకు ఆంధ్రమహాసభ కార్యవర్గ సమావేశం జులై 16 తేదీన మధ్యాహ్నం 2 గంటలకు మౌంటురోడ్ లోని శుభోదయ భవనంలో జరుగుతుందని ఆంధ్రమహాసభ జనరలు కార్యదర్శి శ్రీ జి వి పున్నయ్య శాస్త్రిగారు తెలుపుచున్నారు

ఆంధ్రమహాసభ ఆంధ్రరాష్ట్ర నిర్మాణంకొరకు సుమారు 40 ఏండ్లుగ కృషి చేస్తున్న రాజకీయాతీతమైన సంస్థగనుక ఆంధ్రరాష్ట్ర నిర్మాణముగూర్చి ఇండియా ప్రభుత్వానికి ఐక్యకంఠంతో తెలియబర్చుటకుగాను ఆంధ్రరాష్ట్ర నిర్మాణము లక్ష్యంగాగల వివిధ రాజకీయ పక్షాలకు చెందిన ప్రముఖ శాసనసభ్యులను ఒకచో సమావేశపరచవలసిందిగాను ఒక సూచన చేయబడింది కనుక ఈ విషయములో ఆంధ్రమహాసభే అవసరమైన చర్యలు తీసుకొనుట న్యాయం ఇదే గాక ఆంధ్రమహాసభను ఆంధ్రులకు ప్రతినిధి సంస్థగను సుసంఘటితం చేయుటగూర్చి కమిటీ ఆలోచించవలసివుంది

కనుక కార్యవర్గ సభ్యులందరు హాజరుకావాలని శ్రీ పున్నయ్యశాస్త్రి గారు తెలియజేస్తున్నారు

బ్రాహ్మణగూడెంలో గ్రామపార్టీల కలహం

21 మందికి గాయాలు అనుమానంపై 10 మంది అరెస్టు

నిడదవోలు, జులై 9 బ్రాహ్మణగూడెంలో మొన్న రాత్రి పెద్దదొమ్మీ కేసు జరిగినది ఆదొమ్మీలో ఒకవైపు వారిలో 18 మరికిన్నీ, ఒకపార్టీవారిలో 8 మరికిన్ని గాయములుతగిలినవి స్థానిక పోలీసు ఎబుఇన్ స్పెక్టరు శ్రీవి కృష్ణారావుగారు యీసంగతి తెలిసిన వెంటనే ఆగ్రామంవెళ్లి పరిస్థితిని అదుపులోనికి తీసుకునిరచ్చారు గాయములు తగిలినవారందరినీ స్థానిక వైద్యశాలలో చికిత్సనిమిత్తం చేర్పించారు ఇంతేవరకు 10 మందిని అనుమానం మీద నిర్బంధించారు ఇంకనూ కొంత మంది పరారీలోనున్నట్లు తెలుస్తున్నది దర్యాప్తు సాగుతున్నది

ఈకొట్లాట విషయమై విచారించగా యిది చాలాకాలమునుండి ఆ గ్రామంలో రెండు పార్టీలున్నట్లున్న ఒకపార్టీవారు, మరోపార్టీవారిని కూలివాళ్లనుపిలవకుండా యితర గ్రామములనుండి తీసుకొని వచ్చుచున్నారని అకారణంగా ఒక పార్టీలోనున్న కూలివాళ్లజవంలోనూ తీవ్రమైన అసంతృప్తి ప్రబలినదని, ఆఅసంతృప్తే దొమ్మీకి కారణమని తెలియవచ్చింది ఈదొమ్మీలో బల్లెములు, కర్రలు చేతికిదొరికిన యితర ఆయుధములు ప్రయోగింపబడినట్లు తెలుస్తున్నది

గుంటూరులో స్త్రీల కళాశాల

ఫస్టుగ్రేడుకు మార్చుటా ప్రభుత్వ ఉత్తర్వు

గుంటూరు, జూలై 9 గుంటూరులోని ప్రభుత్వ స్త్రీలకళాశాలను యీ సంవత్సరంనుండి ఫస్టుగ్రేడు కళాశాల చేసినట్లు మద్రాసు ప్రభుత్వమునుండి ఉత్తర్వులు వచ్చినవి అయితే యీ సంవత్సరం బి ఏ తరగతులలో తెలుగు లెక్కలు ఆర్థికశాస్త్రము (ఎకనమిక్సు) లోమాత్రమే విద్యాబోధనఉంటుంది ఆంధ్ర విశ్వవిద్యాలయమునకు అనుబంధముగానున్న స్త్రీలకళాశాల ఇది ఒక్కటే మద్రాసు క్వీన్ మేరీస్ కాలేజి తరువాత యిదితప్ప వేరే ఫస్టుగ్రేడు స్త్రీలకళాశాల లేదు

గుంటూరు ప్రభుత్వ స్త్రీలకళాశాల అధ్యక్షురాలు శ్రీమతి డెవకీ దామోదరన్ గారు మద్రాసుప్రభుత్వ చర్యకు తమ హర్షమును తెలుపుతూ, ప్రభుత్వమునకు తమ కృతజ్ఞత తెలుపుతున్నారు

గుంటూర్లో రంగూన్ రౌడీ నాటక ప్రదర్శనం

ఆగస్టు ఆఖరువారంలో పోటీ

గుంటూరు, జూలై 7 వాట్యకళాభిమానులు శ్రీ పడింపల్లి వెంకటలక్ష్మీనరసింహారావుగారి అధ్యక్షతన ఒక బహిరంగసభ జరిపి, రంగూన్ రౌడీ పోటీ నాటకప్రదర్శనములు ఆగస్టు నెల చివరి వారంలో ఏర్పాటు చేయుటకు నిరయించారు ప్రదర్శనములకు తగు ఏర్పాట్లు చేయుటకును, తదితర వివరములు పేకరించుటకు15మందిసభ్యులుగల ఒక ఉపసంఘమునకు శ్రీ పడింపల్లి వెంకటలక్ష్మీనరసింహారావుగారు అధ్యక్షులు, శ్రీ యస్ బాలకోటయ్యగారు కార్యదర్శిగను ఎన్నుకోబడ్డారు కార్యస్థానము "రాహా ప్రెస్" గుంటూరు రంగూన్ రౌడీ నాటకములోని వివిధ పాత్రలు నటించు యాంధ్రాంధ్రదేశములోని ప్రఖ్యాతి నటులు ఈనాటకప్రదర్శనములలో పాల్గొనుటకు ఆహ్వానింపబడుదురు

గద్వాలలో దొంగతనాలు

ప్రజాసేవకులకు పోలీసు శిక్షణ

గద్వాల, జూలై 7 ఈవూరిలో తిరుగా ఒకరియింటిలో దొంగతనం జరిగి సుమారు పయ్యి రూపాయలవరకు పోయినటుల తెలియుచున్నది స్థానికపోలీసు అధికారులు తిరుకడమున్న పోలీసుసిబ్బందిని రాత్రులందు గస్తీ తిరుగుటకు గట్టి యేర్పాట్లు చేసినారు పోలీసుసిబ్బంది ధాటిసంతగా తమువద్దలేదనీ-స్థానిక ప్రజాసేవకులు హోంగార్డు దళాలుగా చేరినయెడల వారికి తగిన శిక్షణ తాము యివ్వగలమనీ డిప్యూటీకలెక్టరుగారు చెప్పినారు ఇటీవల మున్సిపల్ యెన్నికలలో గెలుపొందిన మున్సిపల్ సభ్యుల సహకారంతో వారివారి వార్డులలో యువకుల సేకరించుటకు సూచనలు కొందరు ప్రముఖులు పోలీసు అధికారులకు చేసినట్లు తెలియుచున్నది

స్థానికంలోని సినిమాలకు ఒక నిర్ణీత సమయమే కేటాయించున్నది కాల్లవారు జాబితాపరకు సినిమా రెండవఆట ప్రదర్శింపబడుచున్నది యీ సినిమాల కారణంగా కాల్లవార్ల బజార్లలోజనం తిరుగుచుండెంవలన దొంగలెవరో కనుక్కొనుటకు వీలు కలుగకున్నది స్థానిక పోలీసధికారులు రాత్రి 12 గంటలవరకే రెండు ఆటలు ముగించమని తెలిపినట్లు యిచ్చినట్లు తెలియుచున్నది

గద్వాలలో ఇద్దరు దొంగల అరెస్టు

మొన్నరాత్రి ఈవూరి చాకలివీధి ప్రాంతంలో దక్కలివాళ్ళు యిద్దరు కన్నములు వేయుటకై యత్నించినందుకు పసికట్టినారు ఇది తెలిసి ఆ యిద్దరు పరుగెత్తుచుండగా వెంటాడి పట్టుకొన్నారు గస్తీ తిరుగుచుండిన పోలీసులకు వర్తమానం పంపగా వచ్చి అరెస్టుచేసినారు

ఆగస్టు ఆఖరివారంలో కాళ్లూరి తిమ్మక్కదొడ్డి గ్రామం మాలిపల్లెలు యల్లప్ప గారియింట్లో సుమారు 900/- నగదు, సుమారు 8 తులన్నర బంగారు, సుమారు 500/-ల బట్టలూ చోరిపోయినట్లు వార్తలు వచ్చినవి

ర్యాలంపాడు, మద్దెలబండ గ్రామాల ప్రాంతాలలోని ఈగులో గుండాలు పెద్ద సంఖ్యలో ప్రవేశించి ఆబ్కారి శాఖకు అపారనష్టం కల్గిస్తున్నారనీ-పోలీసులసహాయం కావాలంటూ స్థానికపోలీసస్టేషన్‌లో నిన్న కొందరు పత్రికార్లు అభ్యర్థించారు

అంటుజాడ్యాల భయం

మునీరాబాదవద్ద ప్రాజెక్టు పనులకు గద్వాల కూలీలు కానుండి చాలామంది వీరలు పనులలోనం పళ్ళారు అచటయిపుడు కలరా, మలేరియా జాడ్యాలు విస్తృతంగా వున్నందున ఆ పనివాళ్లు గద్వాలకు వస్తున్నారు యిలాంటి అంటుజాడ్యాలు గలవారు రావడం మూలాన యీ ప్రాంతీయులకునూ జాడ్యాలు వ్యాపించగలవనీ, మంచి నీళ్ల బావులు వగైరాలు పరిశుభ్రపరచుట అవసరమని డాక్టరు జి ఆర్ రెడ్డి తెలియచేశారు (స్వ వి)

అదనపు భూమిశిస్తు

మినహాయింపు పరిమితి 100 లవరకైనా పెంచాలి

ఏలూరు, జూలై 8 మద్రాసు ప్రభుత్వం భూమిపన్నుపై విధింపదలచిన సర్చార్జీని, సూత్రప్రాయముగా ఆమోదిస్తు, సర్చార్జీ మినహాయింపు పరిమితిని 100 లవరకూ పెంచవలెనని అనగా 100 కు పైబడిన మొత్తం శిస్తుగా చెల్లించువారికే, వర్తింపచేయవలెనని, పశ్చిమగోదావరిజిల్లా కాంగ్రెసు కార్యవర్గం వారు మద్రాసు ప్రభుత్వానికి సూచిస్తు మొన్న మధ్యాహ్నం యిచట జరిగిన సమావేశంలో తీర్మానించారు

టెలిగ్రాఫ్ తీగెలు దొంగతనం

ప్రొద్దుటూరు, జూలై 9 గవర్నమెంటు ఆస్పత్రి దగ్గరనుంచి పెన్నానది వరకు సుమారు పయ్యిగజాల టెలిగ్రాఫ్ తీగెలు తెంపి దొంగిలించినట్లు ప్రొద్దుటూరు పట్టణ సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ కె రామయ్యగారు ముగ్గురు కాన్‌స్టేబిల్సు పత్తి తీశారు ఈ సందర్భంలో పోలీసువారు జాన్, ఖాదర్ మొదీన్ అను వారలను అరెస్టు చేసి దర్యాప్తు జరుపుతున్నారు స్వ వి

పెడనలో బ్లాకుమార్కెట్ వర్తకుల అరెస్టు

బందరు, జూలై 8 పెడన గ్రామములో తెమ్మన వరసింహారావు అను వర్తకుడు తీగమేకులు పీశె 1 కి 1-2-0 లకు అమ్మవలసినవి రూ 2/-లకు అమ్మినందుకు జవ్వాజి వెంకటేశ్వర్లు సీమెంటు బస్తా 1 కి రూ 5లకు అమ్మవలసింది రూ 6లకు అమ్మినందుకును బ్లాకు మార్కెటు నిరోధక డిపార్టుమెంటు సబ్ ఇన్‌స్పెక్టరు బి ఉమామహేశ్వరరావుగారు ఈ రోజు ఉదయం అరెస్టు చేసి బందరు తాలూకా పోలీసు స్టేషన్ లాకపులో ఉంచారు సి పి ఎంటు స్టాకును స్వాధీన పర్చుకోబడినవి కేసుల దర్యాప్తు జరుగుచున్నది.

ధాన్యంధరల పెరుగుదల నిరోధం

ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెసు విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక విశేషం)

విజయవాడ, జూలై 9 ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెసు కార్యవర్గంవారు 5 వ తేదీ రాత్రి ఆంధ్ర రత్న భవనంలో శ్రీతుమ్మలపల్లి సత్యనారాయణ మూర్తి గారి అధ్యక్షతన క్రింద సమావేశమై యువజన కాంగ్రెసు పథ్యిల్యం చేర్పించుటకు ఆగస్టు నెలాఖరువరకు గడువు నిరయించారు శ్రీకాకుళం, విశాఖ, పశ్చిమ గోదావరి, గుంటూరు, చిత్తూరుజిల్లా యువజన కాంగ్రెసు కార్యవర్గములను నూతనముగా పునర్నిర్మించి గుర్తించారు

యువజన కాంగ్రెసు కార్యకర్తలూ, అభిమానులూ కాంగ్రెసు ప్రాథమిక సభ్యులను శ్రేష్ఠంచుటలో అత్యంత శ్రద్ధ వహించవలసినదిగా విజ్ఞప్తి చేస్తు తీర్మానించారు,

ఆహారధాన్యాలు-ధరలు

"ఆహార ధాన్యాలపైకం ట్రోళ్లు లోలగించుటకు పూర్వం ప్రభుత్వం ధాన్యంధర పెంచటంమూలంగా ప్రజలవద్ద నిల్వవుండిన ధాన్యం దాదాపు ప్రభుత్వధాన్య సేకరణ యేజెంట్లవద్ద మిల్లర్లవద్దా చేరినవి ప్రభుత్వ నిల్వలను స్థానికావసరాలకు విడుదల చేయకుండుటచేతనూ, ప్రజలవద్ద చాలినంత ధాన్యం లేకపోవుటచేతనూ స్వేచ్ఛా వ్యాపారానికి అవకాశ మిచ్చినప్పటికి ప్రయోజనంలేక ధాన్యంధరలు పెరిగినవి పరిపాలనకు సెలాఖరు కు ప్రత్తి పంటలు వచ్చే సమయానికి ప్రభుత్వ నిల్వలు కనీసం సెలకు 20% చొ॥ విడుదల చేస్తూ స్థానికావసరాలకు, పూర్తిగా విడుదల చేయించినగాని ధాన్యంధరలు నిరోధించలేమని యీ కమిటివారు విశ్వసిస్తున్నారు గనుక స్థానికావసరాలకు ప్రతీకారా ప్రభుత్వ ధాన్యాల నిల్వలు పీలైనంతగా విడుదల చేయించాలి" అని నదరాసు ప్రభుత్వమునుకోరుతూను తీర్మానంచేశారు

ఆంధ్ర ప్రజాప్రాయమును మన్నించి కృష్ణా పెన్నారు స్కీమును విరమించి, వంద కొండ, రామపాద సాగర ప్రాజెక్టులను సత్వరమే ప్రారంభించాలని, రాష్ట్ర, కేంద్రప్రభుత్వాలను కోరుతూ తీర్మానించారు

సుప్రసిద్ధ కాంగ్రెసు నాయకులునూ, ఆంధ్ర ప్రముఖులునూ అయిన డా॥ పట్టాభిసీతారామయ్య గారిని అధ్యక్షులుగా గవర్నరుగా నియమింపబడి సందుకు మద్రాసాన్ని వెళ్లడించారు

వ్యవసాయ కూలీలు - సమ్మెలు

ఆంధ్రదేశంలోని ప్రతి గ్రామములోనూ ఈవ్యవసాయ తరుణంలో కమ్యూనిస్టులు వ్యవసాయకూలీలసమ్మెలను ప్రోత్సహించుచూ రైతులకూ కూలీలకూ సంఘర్షణపెంచి అరాజక పరిస్థితులను సృష్టించుచున్నారు ఈ సమయంలో యువజన కాంగ్రెసు కార్యకర్తలు అంతా వ్యవసాయ కూలీలకుకూలకు భంగం రానివ్వకుండా రాజీపోవు అరాజక పరిస్థితులను అరికట్టవలసినదిగా కార్యవర్గంవారు విజ్ఞప్తి చేశారు

మొన్న జరిగిన రాజాజీ మంత్రివర్గంపై విశ్వాసప్రకటన తీర్మానముపై జరిగిన ఓటింగులో కృషికీలోక్ పార్టీవారు ప్రదర్శించిన వైఖరిని ప్రశంసిస్తూ ప్రత్యేకంగా వేరేవుండి కాంగ్రెసులో బలపర్చడంకంటే కాంగ్రెసులోచేరి కాంగ్రెసును పటిష్టం చేయవలసినదిగ వారికి విజ్ఞప్తిచేస్తు తీర్మానించారు

పశ్చిమ గోదావరిజిల్లా యువజన కాంగ్రెస్

పశ్చిమ గోదావరిజిల్లా యువజన కాంగ్రెసు కు యీ క్రిందివారితో ఆడ్ హాక్ కమిటీ యేర్పాటు చేయబడినది

శ్రీయుతులు కమ్ముల సుబ్బయ్య (అధ్యక్షుడు), గద్దె వెంకటేశ్వరరావు, సత్తా నాగభూషణం, రేగడిమిల్లి రామశాస్త్రి, తీలం వీరరాజు, శిస్టా వెంకటరామశాస్త్రి, అర్జి వాసు దేవరావు, దారవు మధుసూదనరావు, అగ్నిహోత్రుడు

వరంగల్లులో ఆహార సత్యాగ్రహం

సత్యాగ్రహులకు తలా 15 రోజులు ఖైదుశిక్ష

వరంగల్లు, జూలై 10 పోలిటికల్ ఆహార సత్యాగ్రహం పందర్భంలో నిన్న మరి 5 గురిని అరెస్టుచేశారు ఇది 9-వ జట్టు సత్యాగ్రహులకు స్థానిక మునసబుకోర్టులో తలా 15 రోజుల ఖైదుశిక్ష విధించారు ఇప్పటికు క్ర సత్యాగ్రహులను విడిచిపెట్టారు (స్వ వి)

విజయవాడ వ్యాయామకళాశాల

ఉండి పంచాయితీబోర్డు విరాళము

భీమవరం, జూలై 9 ఉండి పంచాయితీబోర్డు శ్రీ ఇందుమూరి నారాయణరాజుగారి అధ్యక్షతన సమావేశమైనదనీ విజయవాడ ఆంధ్ర వ్యాయామ కళాశాలకు రు 500/- లున్ను ఆంధ్ర విశ్వవిద్యాలయ రజతోత్సవమునకు రు 3 1/-లున్నూ విరాళములుగ యిచ్చుటకు ఏకగ్రీవంగా తీర్మానించారు

చీరాల మునిసిపాలిటీ వార్డుల పునర్విభజన

పురపాలక సంఘామోదం

చీరాల, జూలై 7 చీరాల మునిసిపలు కౌన్సిలు అత్యవసర సమావేశము గత శనివారము సాయంకాలము చైర్మన్ అన్నదాత వాసుదేవుడు గారి అధ్యక్షతన జరిగినది

వార్డుల పునర్విభజన చేయుటకు ఏర్పాటు చేయబడిన కమిటీ నివేదికను ఆమోదిస్తూ ఆ నివేదిక ప్రకారము, ప్రస్తుతమున్న 16 వార్డులను, 22 గా చేయుటకు సమావేశంలో నిర్ణయించారు అందులో పేరాలలో 12 వార్డులు చీరాలలో 10 వార్డులు స్త్రీలకు ఒక స్థానము, షెడ్యూల్డ్ తెగవారికు ఒక స్థానము, మొత్తము 24 స్థానము లేర్పరుపబడెను కమిటీవారి నివేదిక పదిన తిరువాత, కౌన్సిలరు చేబ్రోలు కోటేశ్వరరావుగారు, పునర్విభజన అసంతృప్తికరముగా యున్నదనియు, కొన్ని వార్డులు చిన్నవి, కొన్ని పెద్దవిగ యున్నవనియు, వార్డులలో ఓటర్ల సంఖ్యతో నిమిత్తము లేకుండా వార్డులు ఏర్పరుపబడినవని తిమ ఆక్షేపణ తెలియ చేశారు గోలి వెంకటసుబ్బయ్య దాసరి రమాకాంతిమునగాల్లు ఆక్షేపణను బలపరచుచూ మాట్లాడిరి రావుల దేవేంద్రవాధము గారు కమిటి నివేదికను బలపరచుచూ మాట్లాడిరి నివేదికపై ఓటింగు తీసుకొనగా, 10 మంది ఎ వేదికను బలపరచారు 8 మంది ప్రతికూలముగా ఓటు చేశారు కోటేశ్వరరావుగారి ఆక్షేపణపై కూడ ఓటింగు తీసుకొన్నారు అందు 8 మంది అనుకూలముగాను, 10 మంది ప్రతికూలముగా ఓటు చేశారు పర్యవసానము, కమిటీవారి నివేదిక అధిక సంఖ్యాక వర్గరుచె ఆమోదింపబడెను (స్వ వి)

కాకినాడ సత్యలింగంధర్మసంస్థ

కాకినాడ, జూలై 4 "ముల్లాది సత్యలింగం నాయకర్ చారిటీస్ ధర్మకర్తలు, సత్యలింగంనాయకర్ ప్రాథమిక పాఠశాలను హైస్కూలుగా మార్చారు ఆంధ్ర పాలిటెక్నిక్ స్కూలుకు కొంతభూమిని యిచ్చారు ఈవిధంగా ధర్మకర్తలు దాత ఆశించినదానికంటే ఎక్కువే సాధించారు అని యల్ సుబ్బారావుగారు, యీ హైస్కూలుకుఅనుబంధంగా ఏర్పాటు చేయబడి ఇంజనీరింగ్ వర్కుషాపు, భవన ప్రారంభోత్సవం పందర్భంలో చెప్పారు ఈహైస్కూలు భవనాలకు 48 వేలరు లు ఖర్చయిందని కంట్రాక్టర్లకు యివ్వకుండా ధర్మకర్తలు స్వయంగా కట్టించారని సుబ్బారావు గారు చెప్పారు రిటైర్డ్ జడ్జి సభ్యుడు సత్యనారాయణ భవనములకు ప్రారంభోత్సవం చేశారు.

మదరాసు ధరలు

మదరాసు జూలై 11,

బంగారు-పెండ్లి వేడుకలప్పుడు 1 గంటకు కనకము 1 కి ఎత్తవలసిన బంగారు తులం 90 10 0 మరియు బంగారు 88 8-0 నీటిపెండ్ తులం 100 కి (కనీ) 157 8 0 పెండ్ తులం 1-1 1 10 0

వేరుశెనగ : (కొత్త 1-8 ఎత్తులకు గింజలు పెండ్ వేడుకలప్పుడు కలవు) క్రొత్తపరుకు రు 132-135

వేరుశెనగనూనె ఎత్తు పెండ్ రిలో 4% (50 కి) రెండు డబ్బాలకు 288-0-0

కొబ్బరి నూనె (37½ అంబుమార్కు	రు	30 8-9
పం ఎస్ (రాండ్ కల్పా)	రు	29-8-9
"	రు	29-0-9
పి ఎస్ ఆర్ (రాండ్	రు	29-8-9

తిమ్మిడి

500 కొబ్బరి గింజలు పరకు 1-1 తిరువట్టూర్ రు 310-0-1

పరసారావుపేట రు 1 కి 3

పండ్లదారు

"నోస్పేం"	(3 అంబడు)	88 14-10
పామర్కోట		96-10-5
కర్తంగాంగ్		104-7-10
ఉయ్యూరు	రు	88 3-9
వరంగల్	రు	103 15-5

బొంబాయి మార్కెట్

బొంబాయి, జూలై 11 : నేటి మధ్యాహ్నం 2 గంటలకు బొంబాయి వెండి బంగారు మార్కెట్ ధరలు వెండి (100తు) రు 155-15-0

బంగారం తులం 1-8 రు 89-5-0

సావరిన్ 62-4-0

కలకత్తాధరలు 154-14-0,90-0-0

సావరిన్ 62-12-0

హైద్రాబాద్ మార్కెట్ ధరలు

(సప్లయిదారు సుబ్బా బుచ్చయ్య గారి వెంకటేశం)

హైద్రాబాద్, జూలై 11

బంగారం తు 1-8	108-0-0
వెండి 100 తు	161-0-0
పసుపు పల్లా	85-48
పెసలు	68-0-0 65-0-0
కందులు	48-0-0, 56-12-0
మినుములు	61-0-0 68-8-0
లంకెలు	57-0-0, 59-0-0
ఉలవలు	33-33-8 0
కందిపప్పు పెద్దది	75-77
కందిపప్పు చిన్నది	70-0-0 73-0-0
పెసరపప్పు	88-90
మినప పప్పు	92-95
వేరుశెనగపప్పు	78-78-8-0
ఆముదాలు	70-1-0
చింతపండు	89-48-0-0
మిర్చి	80-0-0, 115-0-0
పసుపులు	45-0-0 48-0-0
ధనియాలు	12-0-0 18-0-0
ఆవాలు	18-0-0
ఉల్లిగడ్డలు	32-0-0 38-0-0
నువ్వులు	84-109

క్రీడారంగం

ప్రపంచ 'ఒలింపిక్ శాంతి' ప్రకటన

హెల్సింకీలో కమిటీ అధ్యక్షుని స్వస్తివాచకం

హెల్సింకీ, జూలై 10 జూలై 19 వ తేదీన ఇక్కడ ప్రారంభం కాబోతున్న ప్రపంచ ఒలింపిక్ క్రీడా విందోదాల పందర్భంలో "ప్రపంచ ఒలింపిక్ శాంతి"ని ఒలింపిక్ కమిటీ అధ్యక్షుడు ఎరిక్ ఫాన్‌ఫ్రెంకెల్ పేరు ప్రకటించారు ఒలింపిక్ క్రీడల సమయంలో ప్రాచీన గ్రీసుదేశంలో, క్రీడలు జరుగుతున్నంతకాలమూ జైరీ విరమణకాలంగా పాటించబడేది ఒలింపిక్ పర్వతం దగ్గర వెలిగించబడే పవిత్రమయిన జ్యోతి ముందు విద్వేష

విజయవాడ తాలూకా కాంగ్రెసు అడహాక్ కమిటీ సమావేశము 15 తేదీ మధ్యాహ్నము 3 గం॥ కంకిపాడు కన్యకామ్మవారి సత్రములో జరుగును. సభ్యులందరూ హాజరుకావలెనని కార్యదర్శి దేవసేని మాధవరావు గారు కోరుచున్నారు.

ప్రకటన

విజయవాడ సబ్ డివిజనల్ మేజస్ట్రేటువారు M. C. 9/52 లో వారు జారీచేసిన ఉత్తర్వుల ననుసరించి 25-7-1952-వ తేదీ ఉదయం 10 గంటలకు సుమారు 280 పుట్లు వాటు పుగాకును పుట్టి వక్కంటికి 500 పౌనుల చొప్పున (by weight) పుట్లు తూకం ప్రకారం నేను బహిరంగముగా కృష్ణాజిల్లా, తిరువూరు తాలూకా రంగాపురం గ్రామములో వేలం వేయుదును. పాటదారులు కోరినవారికి పంపబడును.

డిప్యూటి తహశీల్దారు.

ప్రకటన

కృష్ణాజిల్లా, విజయవాడ తాలూకా, గరికపర్రు గ్రామ కాపురస్థుడునూ, నాకు తండ్రిగారునూ అయిన ఆరేకూటి వీరారెడ్డిగారికి సుమారు శాలుగు దూసములనుంచి మతిస్థిమితము లేక తిరుగుచున్నాడు.

మా కుటుంబము తరపున గూడపాటి బుచ్చయ్యగారి కుమారుడు రామకోటయ్యగారికి రు. 400/-ల ప్రోనోటు బాకీ మినహా, మేము లోకులకు యివ్వవలసిన ఋణములు ఏమీ నీవి లేవు. మాకు లోకులవల్ల రావలసిన బాకీలు వున్నవి. మా ప్రత్యర్థులు మా తండ్రిగారికి మతి చెడిన సావుకారును చూచుకొని, వారిచేత ప్రోనోట్లు, దస్తావేజులు వగైరాలు వ్రాయించే ప్రయత్నములో నున్నట్లు తెలియుచున్నది.

నా ఎరుక లేకుండా మా తండ్రిగారిచే వ్రాయించుకునే కాగితములు వగైరాలు ఏమున్నీ, అల్లవేరవనిన్నీ, అవి మా కుటుంబమును ఏ విధముగా నున్నా, రైందుచేయవనిన్నీ, యిందు మూలముగా ఎల్లరకు తెలియజేయడమయినది. ఇట్లు,

ఆరేకూటి వెంకటప్పారెడ్డి వ్రాలు.
గరికపర్రు పోస్టు, (వయా) పుయ్యూరు.
7-7-52. (కృష్ణా జిల్లా)

కావలెను

చిత్తూరు జిల్లా బోర్డుక్రింద నున్న బోర్డు సెకండరీ స్కూళ్లలో దిగువ తెల్పిన ఉద్యోగములకు తగిన అర్హతలు గల వారినుండి 25-7-1952 తేదివరకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

ఉద్యోగము.	జీతము స్కేలు.
1. (ఎ) యల్. టి. అసిస్టెంటు	85-5-125-10-175
(బి) గ్రాడ్యుయేట్లు	రు. 65/-
2. సీనియర్ తెలుగు పండితులు	85-5-125-10-175
3. జూనియర్ తెలుగు పండితులు	45-3-60-2-90

షరా:- 1. జీతమునకు తోడు ప్రభుత్వపు రెట్లప్రకారము డి. ఎ. యివ్వబడును.

2. దరఖాస్తుల నకళ్లు జిల్లా ఎడ్యుకేషనల్ ఆఫీసరు వారికి కూడా పంపవలెను.

యస్. పి. వెంగళ్రాయ నాయుడు, ప్రెసిడెంటు, జిల్లా బోర్డు.

టెండరు నోటీసు

గుంటూరు జిల్లా తెనాలి తాలూకా కొల్లిపర గ్రామపంచాయతీ బోర్డులోని యీ దిగువ వుదహరించిన పర్కులకు గాను 25-7-1952 తేది సాయంత్రము 5 గంటలవరకు యీ దిగువ పంతికము చేసిన వారిచే సీల్డు టెండర్లు అందుకోబడును. వివరములు ఆఫీసు పని చేయు కాలములో తెలుసుకోవచ్చును. టెండరు అప్లికేషను ఫారములు రు. 2/- (ఒక్కొక్క అయిటముకు) చొప్పున, వెల్లించి ఆఫీసునుండి పొందవచ్చును

(సం) కె. దేవదానం,
9-7-52 ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,

(1) ఈ బోర్డులో లాకు డొంకనుండి తిప్పగుండి డొంకకు కలియు మట్టి రోడ్డును మెటలు చేయుట రు. 5,200/-

(2) పోతరాజు డొంక మెటలు రోడ్డులో మొదటి రెండు ఫర్లాంగులు మెటలుతో రిపేరు చేయుట. రు. 2,000/-

(3) లీచిపైపు జిట్టికుటాంకు పాయిఖానా దొడ్లను రెంటిని కట్టుట. రు. 3,000/-

(4) కూరగాయల మార్కెటుకుగాను టెంపరరీ షెడ్డు కట్టుట. సుమారు. రు. 800/-

(5) 4' బారు 3' డెయిమీటరు గల 6 డిప్టు బిన్నులను పప్లయి చేయుట.

(6) ఈ ఆఫీసుకు కావలసిన స్టేషనరీ సప్లయి చేయుట.

(7) ఈ బోర్డులో 6 చోట 60-65 అడుగులలో 2" జి.ఐ. ట్యూబులెల్సు (పంపు గొట్టములు) హెడ్డులు, ఫీల్డరు పాయింట్లు తెచ్చుకొని దింపుట.

షరా:- ఈ పర్కులకు కావలసిన గొట్టములను యీ బోర్డువారు సప్లయి చేయుదురు

(సం) కె. దేవదానం,
9-7-52 ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, పంచాయతీ బోర్డు, కొల్లిపర.

Edited Printed & Published by S Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, Madras.

అస్పృశ్యతా నిర్మూలన శాసనం అమలు

అసెంబ్లీ బడ్జెట్ చర్చలో సభ్యుని సూచన

బుధవారం మధ్యాహ్నం అసెంబ్లీవారు సమావేశమైనప్పుడు శనివారాము కిడాల్ [ప్రజాపార్టీ-పెరంబరా] కొత్త పన్నులు తీసెయ్యాలన్నారు.

శ్రీ మల్లిపూడి రాజేశ్వరరావు: [ప్రజాపార్టీ-కొవ్వూరు] అస్పృశ్యతా నివారణ శాసనం పరిగ్గా అమలుచెయ్యడానికి మంచి ప్రచారంగావాలి. హరిజనులు ఆక్రమించుకుని ఉన్న భూములను ఒక తేదీని నిర్ణయించి దానికి పూర్వం ఆక్రమించుకున్నవారి భూములను వారి స్వాధీనం చెయ్యాలి. హరిజన క్షేమ శాఖను రద్దు చెయ్యాలి. తోళ్ళ కార్మికులకు వి వేకానాది సౌకర్యాలు కల్గించాలి. కొల్లేరు స్కీమును అమలుచెయ్యాలి ఎర్రకాల్వ, పులివాగు మున్నగు మెట్టతాలూకాల ప్రాజెక్టులకు పూనుకో వలసి వున్నది. ప. గోదావరి ధాన్యాగారమనీ, దాన్ని మరవరాదనీ, హెచ్చు గ్రాంటులు ఆ జిల్లాలకు యివ్వాలి"

శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి [కృషికర్లోక్-పీలేరు] "ఈ బడ్జెటు మా లో చాలా మందికి మంత్రులకు అయినా అర్థం అయిందా అంటే సందేహమే. ఇది కిసానుల బడ్జెటుగాదు. ఇది యథాప్రకార బడ్జెటు. అయితే రాజాజీ చెయ్యి చేసుకుని కొంతవరకైనా సంస్కరిస్తారని మేము ఆశిస్తున్నాము. చిత్తూరుజిల్లాలో క్షామ పరిస్థితులు పోయాయనే మంత్రిని విచారణచేయించాలి. పబ్లిక్ వర్క్సు శాఖగాని మైదరు ఇరిగేషను సంగాని ఖర్చులో కొంతభాగం పుచ్చుకునే శాఖలు. అందుచే యిది రెండో శత్రువుఅనిరాజాజీ అన్నారు. అమ్మకాల పన్ను జాగ్రత్తగా సూలు చెస్తే 8, 9 కోట్ల అధికాదాయం వస్తుంది. బస్సు రూట్లు వేలం వెయ్యాలి. మద్యనిషేధం రద్దు చేస్తారేమో అని మనగ్రామ మహిళలు తల్లులు భయపడువచ్చుగాక. ఇది విఫలమైపోయింది గనుక దీన్ని విచారణ చేసి రద్దు చెయ్యాలి. ప్రవీణుల సంఘసిఫార్సులను రాజాజీ అంగీకరించాలి.

ముత్తురామలింగదేవర్ గారు: [ఫార్వర్డు బ్లాకు-మదురుపశ్చిమం] తిమిళంలో మాట్లాడుతూ "మెజారిటీ ఉన్నదనే ధీమాతో తయారు చేసిన బడ్జెటుగా ఉన్నది గాని సామాన్య మానవుని లాభానికి చేసినటుల లేదు. పోలీసు శాఖకు ఖర్చు తగ్గించాలి. కొత్తపన్నులతీసివెయ్యాలి.

కొందరు మంత్రులు త్యాగవారు ఉన్నందున మద్యనిషేధం విఫలమైందనగానే ఒక కాంగ్రెసుసభ్యుడు దాన్ని ఋజువు చెయ్యలేనప్పుడు ఆ ప్రకటన చెయ్యరాదని ఆక్షేపించగా అధ్యక్షస్థానంలో ఉన్న డిప్టీస్పీకరు అది ఆక్షేపణ కాదన్నారు. వ్యవసాయాభివృద్ధికి ప్రాధాన్యం చెయ్యక పన్నులు మూలు చేస్తామంటే అది సర్కారు లేక దారిదోపిడీ కూటమా అని థేవర్ గారు అనగా ఒక కాంగ్రెసుసభ్యుడు ఆక్షేపించగా డెప్టీస్పీకరు ఆక్షేపణను త్రోసివేశారు. ఈ బడ్జెటును త్రోసివేయాలన్నారు.

శ్రీ పి. రామమూర్తి [కమ్యూనిస్టు: మధురా, ఉత్తరం] "మనకు వచ్చిన స్వరాజ్యం మిధ్యా ప్రపూరితం మాంటుబాటన్ వదిలినా ఆయన సామ్రాజ్యవాద పంపడి పోలేదు. నిరుద్యోగసమస్య నివారణకు, ఇతర సమస్యల పరిష్కారమునకు ఈ బడ్జెటులో సూచనలేవీ లేవు. ప్రస్తుత సాంఘికస్థితి మారుస్తామనీ, రాజకీయ, సాంఘిక, వైజ్ఞానిక న్యాయాన్ని ఇస్తామనీ, రాజ్యాంగం చెబుతోంది. ఈ ప్రమాణాన్ని ఎంతవరకు ప్రభుత్వం సాధిస్తోందో బడ్జెటులో కనిపిస్తుంది. క్షామ నివారణకు, పేదల నివాస గృహనిర్మాణానికి ప్రభుత్వం చేసిన కృషి చాలదు. పంచవర్ష ప్రణాళిక పట్టి మోపం. పండితి నెహ్రూకు ప్లానింగ్ ఓనమాలుకూడా తెలియవు."

అంతటితో బడ్జెను రేపుఉదయం 8½ గం. లకు స్పీకరు వాయిదా వేశారు.

స్వరాష్ట్రం తేవందుకు అన్ని పేదల ఆంధ్రులకు కష్టం

బడ్జెట్ పైకౌన్సిల్ చర్చలో విమర్శ

మదరాసు, జూలై 11: మదరాసు కౌన్సిలు నిన్న సాయంత్రం నైర్మల్ జాన్॥ పి. వి. చెరియన్ గారి అధ్యక్షతను సమావేశమైంది. ప్రశ్నోత్తరాలకు తరువాత బడ్జెటుచర్చ సాగింపబడింది.

శ్రీ మాగంటి వీరరామదాసుగారు ప్రథమముగా రాజాజీగారు ఆహార పదార్థముల కంట్రోలు తొలగించి ప్రజల కష్టాలను నివారించినందుకు వారిని అభినందిస్తున్నానని అన్నారు. అదనపు జిల్లాలందు అధికారులోత్పత్తికి సెంట్రల్ జిల్లాలలో మెంబర్ ఇరిగేషను పనులు తలపెట్టి నిర్వహించాలి. కాంగ్రెసుప్రభుత్వం అధికారం వచ్చినమొదట రాజాజీ కంట్రోలు తొలగించి సమాజవికాస కంద్రాల కార్యక్రమం తలపెట్టిన మంచికార్యము పన్నులు వేయడంవల్ల చెడిపోగలదన్నారు. ప్రభుత్వమును బలపరచేవారు ముఖ్యంగా కార్మిక కర్షకులే గావున వారిమీద పన్నులభారం వేయరాదని చెప్పారు. బీదప్రజలమీద మోటారు బస్సు పన్ను వేయడం మానాలి.

స్వరాజ్యం వచ్చినతరువాతకూడా కార్మిక కర్షకులమీద పన్ను వేయడం జరిగితే ప్రజలు ప్రభుత్వమును హేయంగా చూడగలరు. కంట్రోలు తీసివేసిన తరువాత రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అనుగుణ్యమైన పద్ధతిని ఆంధ్రరాష్ట్రం వస్తే అధికమ్యోనిస్టురాష్ట్రమైపోతుందని అనడం తప్పనియు ఆంధ్రరాష్ట్రం తప్పక ఏర్పాటుచేయడం చాలా అవసరమనియు అన్నారు. శ్రీ రాజాజీ కాలంలోనే ఆంధ్ర రాష్ట్రం సిద్ధిస్తే వారి మీద ఇనుకయుండిన అపవాదు యిపుడు వారు తీర్చుకోవచ్చునని చెప్పారు. మదరాసు సమస్య మీద అంతా ప్రాముఖ్యం పెట్టకుండా ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి నంబలనే పూనాలని సూచించారు. అలాగా పరిపాలనా వ్యవహారాలు భాషావారిగా కూడా విభజించి జరపాలని చెప్పారు. పరిపాలనా వ్యవహారాలు స్థానిక సంస్థలద్వారా సాగిస్తూ ప్రభుత్వ పరిపాలనను బలపర్చాలి. పల్లెటూర్లు అభివృద్ధిచేస్తేనే దేశం బాగుపడుతుంది. గాంధీగారి ప్రథమశిష్యుడైన శ్రీ రాజాజీగారు గాంధీజీ సిద్ధాంతాల ననుసరించి పైతులను బలపరచాలని కోరుతున్నాను. తానిషా తన కష్టసమయంలో శ్రీరాములవారిని నిందించి పట్లు ప్రజల కష్టాలను తెలిసిన తాను కూడా శ్రీ రాజాజీకి ఎంతఅయిష్టంగా నున్నను ప్రజలకష్టాలనుగూర్చి చెప్పకోక తప్పిందికాదన్నారు. గనుక ప్రభుత్వంవారు ప్రజలమీద వేయదలచియున్న పన్నులను ప్రస్తుతానికి మానుకోవాలని విన్నవించారు. మద్యనిషేధము అతిక్రమణ ప్రతిజిల్లాలో చాలా ఎక్కువగా ఉన్నదని నిషేధం అతి కట్టుబాటుగా ఒక అరునెలలైనా అమలుపరచి చూడాలని అప్పుడుకూడా యీఅతిక్రమణలు తగ్గకపోయే పక్షములో నిషేధమును తీసివేయాలని సూచించారు.

శ్రీ చంద్ర రాజేశ్వరరావు గారు (యు. డి. ఎఫ్). ప్రతిపక్షము ఊరక ప్రభుత్వ చర్యలన్నిటిని ప్రతిఘటించుటకే ఉన్నదనిఅనడం అపాహయని, ప్రభుత్వం యు. డి. ఎఫ్. కార్యక్రమాన్ని అంగీకరించి సాధ్యమైనంతవరకు అమలు జరిపే పక్షంలో ప్రతిపక్షం ప్రభుత్వంతో తప్పక సహకరించునని అన్నారు. పన్నులు ఎవరి మీదకూడా వేయటానికి ప్రతిపక్షం ఒప్పుకోదు. ప్రజల ఆర్థికస్థితి బాగు పరచి ఆహారోత్పత్తి పరిశ్రమల అభివృద్ధి బాగా జరిగితే ప్రజల కొనుగోలు శక్తిహెచ్చి పన్నులవల్ల బాధకలుగజాలదనియు, ప్రస్తుత సమయంలో నిరుపేదల మీద పన్నులను వేయడం భావ్యం కాదని చెప్పారు.

భూసంస్కరణల విషయంలో యు. డి. ఎఫ్ కోరునది విశేష మార్పులేమీ కాదని కాంగ్రెస్ వారి ఏర్పాటు చేసిన కుమారప్ప కమిటీ సూచించిన సామాన్య మార్పులైనా అమలు పరుచుట కాంగ్రెస్ ప్రభుత్వం తలపెట్టవలెనని రైతులకు భూమిమీద హక్కు నివ్వడం చాలా అవసరమని చెప్పారు.

ప్రజాభ్యున్నతి కార్యములకు కేంద్రము నుండి ద్రవ్య సహాయం లభించడం లేదని ఆర్థిక మంత్రి చెప్పినంతమాత్రాన ప్రయోజనం లేదని కేంద్ర ప్రభుత్వం సైన్యము మొదలుగాగల వాటికి అనవసరముగా విశేష ఖర్చు చేయుటవల్ల రాష్ట్ర ప్రభుత్వాలకు ధన సహాయం లేకపోతున్నదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా పోలీసుశాఖ నిమిత్తం విశేషంగా ధనము వ్యయ పరచడం ఆక్షేపించారు.

రాయలసీమ ప్రాంతాలను విశాఖపట్టణం జిల్లాలందును క్షామం నివారించుటకు అవసరమైన ప్రాజెక్టులు నిర్వహించాలని, కృష్ణా పెన్నా రు ప్రాజెక్టు రాయలసీమకు అంతగా ఉపయోగ పడదని నుడివారు. ప్రభుత్వం వారు దానికి బదులు నిజ్జేశ్వరం, నందికొండ పులిచింతల ప్రాజెక్టులను నిర్వహించాలని కోరారు.

శ్రీ నృసింహదేవర సత్యనారాయణ (కాంగ్రెసు). ప్రాజక్టులమీద ఎంత ఖర్చుపెట్టినా దండగకలేదు. గోదావరి నీరు 98% సముద్రం పాలైపోతుంది. అన్ని పార్టీలు కలిసి రాష్ట్రం అభివృద్ధికి కృషిచేయాలి నందికొండ ప్రాజక్టు నుండి రాయలసీమకు కూడ నీరు లభిస్తుంది. ప్రాజక్టుల నిర్మాణములకు అమెరికాలోవలే కార్పొరేషనులను ఏర్పాటు చేయవచ్చును. ప్రభుత్వం ఆహార ధాన్యములపై కంట్రోలు రద్దు చేసింది. కాని ప్రజలలో కొనుగోలు శక్తిలేదు.

చేనేతవారి కోసం ప్రభుత్వం చాల సహాయం చేసింది. అయినా వారిదుస్థితి తొలగలేదు. ప్రభుత్వం ఒక సహాయ కార్యక్రమం తయారుచేసింది. ఊళ్లో సహకార పరపతిసంఘాలు స్థాపించి చేనేతవారికి సహాయం చేస్తున్నారు. మన రాష్ట్రంలో టి. యు. సి. ఎస్ కు అంతర్జాతీయ ఖ్యాతివుంది. సహకార ఉద్యమమును ప్రోత్సహించి వ్యాప్తం చేయాలి. ప్రభుత్వం సహకారసంస్థల ద్వారా గృహములను నిర్మించాలి. సహకార సిద్ధాంతం ద్వారా భూమి సమస్యను పరిష్కరించవచ్చును. మద్యనిషేధం వల్ల మూపాంతంలో చాల లాభించింది. కట్టుదిట్టంగా మద్యనిషేధ చట్టమును అమలు జరపాలి. పూర్వపు ప్రభుత్వం ఏదైనా మంచి పని చేసిందంటే గ్రామాభ్యుదయ స్కీము ఒక్కటే.

శ్రీ డి. వెంకటరావు (కాంగ్రెసు): బడ్జెటును శ్రద్ధగ పరిశీలించాను. బడ్జెటును, పన్నులను మనస్ఫూర్తిగ బలపరుస్తున్నాను. ఉన్న పరిస్థితులలో ఎవరైనా ఇంతకుమించి ఏమీ చేయలేరు నాకు తెలుగులో మాట్లాడాలని వుంది. కాని సభలో చాలమందికి అర్థంకాదని మాతృభాషలో మాట్లాడుటకు భయపడుతున్నాను. మాతృభాషలో ప్రజల భాషలో వ్యవహారం జరిగిన గాని ప్రజాస్వామ్యం జయప్రదం కాదు. నేడు భాష ఒక సమస్య అయింది. క్రమక్రమేణ ఇంగ్లీషు తప్పిపోతోంది. మదరాసు రాష్ట్రం బహుభాషా ప్రాంతం. రాష్ట్రములను భాషాప్రయుక్తంగ విభజించినగాని ప్రజాస్వామ్యం నెగ్గదు. ఆంధ్రరాష్ట్ర నిర్మాణము విషయంలో అందరూ అంగీకరించారు. ఇప్పటికైనా ఏకాభిప్రాయానికి రావడం అవసరం. ఆలస్యం అమృతం విషం అన్నారు. ఏంతో ఆలస్యం అయితే అంతనష్టం. రాష్ట్రం తేకపోవటంవలన ఆంధ్రులకు అన్నివిధాలా నష్టం కలుగుతున్నది. రాష్ట్రం విడిపోతేతప్ప నష్టం తొలగదు. విడిపోవలసిన సమయం వచ్చింది. ద్వేషం ఎక్కువకాకముందే విడిపోవటం మంచిది. పంచిణీలో ఎప్పుడూ కొన్నిచిక్కులువున్నాయి. బడ్జెటులో ఆంధ్రులకు అన్యాయం జరిగినట్లు అంగీకరించక తప్పదు. రాజమండ్రి కళాశాల భవనముల నిర్మాణమునకు ఒక శతాబ్దంపట్టింది. రాజమండ్రి ట్రెయినింగు కాలేజీని ప్రభుత్వం పరిగణించనేలేదు. నిస్సగేటు. ట్రెయినింగు కాలేజికి నేటికి పరిపూర్ణ భవనములు లేవు. ఇందుకు పర్యాంధ్ర దేశము ఆందోళన చేస్తున్నది.

రామపాదసాగర్ ప్రాజక్టు. ఇది ఒక బ్రహ్మాండమైన ప్రాజక్టు. కానివిరమించబడింది. ఆంధ్రలో కాంగ్రెసు అనే ఓడ రామపాదసాగర్ అనే కొండకు కొట్టుకొని రెండు ప్రక్కలయింది. ఆంధ్రను ప్రభుత్వం విస్మరించింది. కనుకనే ఆంధ్రులు రాష్ట్రమును కోరుతున్నారు. ఆర్థికమంత్రి అసెంబ్లీలో మదరాసు, ఆంధ్రరాష్ట్రం గురించి ప్రస్తావించారు. ఆంధ్ర రాష్ట్ర ఉద్యమం ప్రారంభమైనప్పుడు సుబ్రహ్మణ్యం పుట్టివుండెడు. మదరాసుగూర్చి వారు రిమార్కు చేశారు. మంత్రిగవున్నవారు అటువంటి రిమార్కులు చేయటం సబబుగాదు. మదరాసు చరిత్ర నాకు తెలుసును. మదరాసును ఆంధ్రులు నెత్తురు చీము ఓడ్చి నిర్మించి అభివృద్ధి చేశారు. తరువాత కన్నడులు, మళయాళులు, తమిళులువచ్చి అభివృద్ధికి తోడ్పడ్డారు. మదరాసునగర సమస్య ప్రత్యేకంగా పరిష్కరించవలసిన విషయం. మేము ముందు రాష్ట్రం కోరుతున్నాము. రాష్ట్రనిర్మాణం గూర్చిన బిల్లు మనం త్వరలోనే చర్చించవలసి వుంటుంది. అప్పుడు మనమందరమూ ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతున్నాను. ఉపాధ్యాయుల జీవన పరిస్థితులను చక్కబర్చాలి. రు. 8 వందల లోపుజీతం తీసుకొనే కాలేజి లెక్చరర్లకు కూడ విద్యాసౌకర్యాలను కలుగచేయాలి."

జనాబ్ మహబూబ్ (కమ్యూనిస్టు) బడ్జెటు మధ్యతరగతులను వ్యవసాయ కూలీలుగను, వ్యవసాయకూలీలను విర్చుగాండ్రుగ మారుస్తుంది. ఇది కాంగ్రెసు బడ్జెటేనా అనిపిస్తోంది. బడ్జెటు ప్రతిపాదనలు అమల్లోకివస్తే గ్రామజీవితం తారుమారు అవుతుంది. డెల్టా ఏరియాలో 4, 5 ఎకరాలవారు కూడ భూమిశిస్తు సర్ ఛార్జి ఇచ్చుకోవలసి వస్తుంది. ప్రయాణీకులపై పన్ను వేయకుండా బస్సు యజమానులనుండి పన్ను వసూలు చేయాలి. ఈ బడ్జెటును ఆమోదించుట ద్వారా లీగు రాష్ట్ర ముస్లిం ప్రజలకు చాల అన్యాయం చేసింది.

బస్సు యజమానులపైన పన్ను వేసిన ప్రభుత్వానికి ధనం వస్తుంది. జమీందార్లకు పన్నుపరిహారం ఇవ్వకపోతే కావలసినంత ధనం మిగులుతుంది.

సూడాన్ స్వపరిపాలన

ఏడాదిలో అమలు

బ్రిటిష్ పార్లమెంటులో మంత్రి ప్రకటన

లండన్, జూలై 9: ఈ సంవత్సరాంతంలోపుగా సూడాన్‌లో ప్రజలు తమ్ముదాము పరిపాలించుకునే రాజ్యాంగవిధానం అమలులోవుంటుందని సహాయ కార్యదర్శి ఆంథోనీ బట్లింగ్ నేడు పార్లమెంటులో ప్రకటించారు.

ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ఆయన ఇలా అన్నారు: "సూడానుకు స్వపరిపాలనాధికారం యిచ్చే చట్టం ముసాయిదాను సూడాన్ గవర్నరు జనరలు బ్రిటిషు ప్రభుత్వానికి రాయల్ ఇజిప్షన్ ప్రభుత్వానికి సమర్పించారు. ఈ పత్రిక బ్రిటిషుప్రభుత్వ పరిశీలనలో వున్నది. ఈ చట్టాను సందలి మరతులు సమీక్షించి, చట్టం అమలులోనికి వచ్చేటప్పుడు సూడానీస్ పార్లమెంటు ఎన్నికలు జరుగుతాయి."

సూడానీస్ స్వాతంత్ర్యపక్ష నాయకునికి ఈజిప్టు ఆహ్వానము

ఖార్టూమ్, జూలై 9: ఈ వారం స్విట్జర్లాండుకు వెళ్ళేటప్పుడు కెయిరోలో దిగాల్సిందని ఈజిప్టు మాజీప్రధాని సూడానీస్ స్వాతంత్ర్యపక్ష నాయకునికి ఆహ్వానం పంపాడు. సూడాన్‌పై ఈజిప్టు సామమాత్ర ఆధిపత్యాన్ని అంగీకరించాల్సిందని ఈజిప్టుప్రధాని కోరుతాడని తెలుస్తున్నది. ఇట్టి సామమాత్ర ఆధిపత్యానికి సూడానీస్ స్వాతంత్ర్యపక్ష నాయకుడు విముఖుడుగా వున్నాడని విశ్వసనీయ వర్గాలవారు అంటున్నారు.

కోజీ సంఘటన

జాకర్తా, జూలై 9: కొరియాయందలి కోజీద్వీప యుద్ధఖైదీల శిబిరంలో జరిగిన సంఘటనల విషయమై విచారణ జరపడానికి పర్యవేక్షకులను పంపాలని అమెరికా పంపిన ఆహ్వానాన్ని ఇండోనీసియన్ ప్రభుత్వం నిరాకరించింది. ఇట్టి విచారణ చేయదగినసంస్థ అంతర్జాతీయ రెడ్ క్రాస్ అని ఇండోనీసియా తెలిపింది.

కావలెను

ఈ క్రింది స్థలములలో మా ఆంధ్ర దైనిక, సచిత్రవార, భారతి మాస పత్రికలను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు న్యూస్ ఏజంట్లు కావలెను.

ఊరు:	జిల్లా:
దోర్నకల్	Nizams
పామిడి	(అనంతపురం)
అమ్మనబ్రోలు	గుంటూరు
ఉప్పగుండూరు	"
బంటుమిల్లి	కృష్ణా

మేనేజరు, ఆంధ్రపత్రిక.

రక్షణమంత్రికి సైనికోద్యోగుల విందు

మదరాసు, జూలై 9: మదరాసు ఏరియా సైనికోద్యోగులు నిన్న సాయంత్రము సెంటుథామస్ మౌంటులో రక్షణశాఖామంత్రి శ్రీ ఎస్. గోపాలస్వామి అయ్యంగారి గౌరవార్థం విందు జరిపారు.

శ్రీ గోపాలస్వామి అయ్యంగారు మదరాసు రెజిమెంటు తోహారుగ్రేడ్ కొన్నిమాటల సైనికోద్యోగులతో కొంతసేపు యిష్టాగోష్ఠిసలపారు. సైనికోద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ సైనికోద్యోగులు సామాన్య సైనికులు యితర సివిల్ సిబ్బంది ఏకకుటుంబంగా అన్యోన్యముగా మెలగుతూ ఉండడం తనకు సంతోషం కలిగించినదని వారందరు సైన్యానికి శక్తికొలది సేవచేయుటకు యత్నించాలని శ్రీ గోపాలస్వామిఅయ్యంగారు కోరారు.

అనంతరం శ్రీ గోపాలస్వామి అయ్యంగారుకు కలవల్ యస్. యస్. చౌదరీగారు రాయలసీమలో క్షామ నివారణకై సైన్యం చేసినకృషి, ఇపుడు తమిళవాడులో సాగుచున్న పని వివరించారు.

కోయంబత్తూరుజిల్లాలో గవర్నరు పర్యటన

కోయంబత్తూరు, జూలై 9: మదరాసు గవర్నరు శ్రీ ప్రకాశ్ గారు ఆగస్టు 4 వ తేదీనుండి కోయంబత్తూరు జిల్లా కరువుప్రాంతాలలో పర్యటిస్తారని యిక్కడ తెలుస్తోంది.

ఎందుకు బాధపడెదరు?

అతిమూత్రముతో గాని, ఉబ్బసముతో గాని మీరు బాధపడుతుంటే, ఉత్తమమైన ఔషధములు

మహాశక్తి ధాతి ... రు. 7/-
&
శిలాజిత్ ... రు. 8/8/-

40 రోజుల మందు వేసించి ఆరోగ్యము పొందుడు.

వివరములకు ఇంగ్లీషులో వ్రాయండి. వాగపూర్, ఆర్. శ్రీనివాసయ్యర్, 72, లింగి చెట్టి వీధి, మద్రాసు-1.

అజంతా శిల్పచిత్రము

కాలపరీక్షయే నాణ్యతను ఋజువుచేస్తుంది

అజంతా! కల్పమున, చిత్రలేఖనమున పరమావధి నందిన అజంతా ఎన్నడో క్రీ. పూ. 3-వ శతాబ్దము. క్రీ॥ శ 7-వ శతాబ్దము మధ్యకాలము నాటిది. ఇది దాదాపు 2000 సంవత్సరాల కాలపరీక్షకు నిలువబడినదనినయపూర్వకమగు మేము 'జెనిత్'ను ఉదహరిస్తున్నాము. ఏమన, 'జెనిత్' గడియారపు నాణ్యతను కాలపరీక్ష యిఋజువుచేస్తున్నది.

కొమ్మలో చూపబడినది ప్రతాపమానం పొందిన 'జెనిత్' మాడర్ నం. 1098 10½"/మూవ్‌మెంటు 15 జ్యాయల్సు. సొగసుగ తీరుచేయబడి ఉక్కుకేసులో అమర్చబడినది

రర రు. 188.

ZENITH

FAVRE-LEUBA

ఫేవర్ లూబా, బొంబాయి - కలకత్తా.

LAS (8)